

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక
# ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక

**విలేకరులు కావలెను.**
నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 40 | ఆదివారం 17, మే 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## వారసత్వం కాపాడేవాడే
# వారసుడు



- హంపి వైభవాన్ని మళ్లీ నిలబెడుతున్న అనెగొంది రాయల వంశీకుడు
- తళ్లికోట యుద్ధం తర్వాత అనెగొందిలో స్థిరపడిన విజయనగర వంశం
- కర్ణాటకలోని అనెగొందిలో శతాబ్దాల చరిత్రకు నిలువెత్తు సాక్ష్యంగా రాజభవనం
- సిమెంట్‌కు దూరంగా... సున్నం, కలపతోనే 'హీరే దివానా' పునర్నిర్మాణం
- "రాజవంశం అంటే సేవ చేయాలి" అంటున్న రాయల 19వ తరం వారసుడు కృష్ణదేవరాయలు





ఏపీ బ్యూరో(ప్రజా సీమ) : తుంగభద్ర ఒడ్డున నిలిచిన హంపి శిథిలాలు ఇప్పటికీ ఒక మహాసామ్రాజ్య కథ చెబుతూనే ఉంటాయి. ఆ రాళ్ల వెనుక దాగి ఉన్న విజయనగర వైభవాన్ని కేవలం చరిత్ర పుస్తకాలకే పరిమితం కాకుండా భవిష్యత్తు తరాలకు సజీవంగా అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు అనెగొందికి చెందిన శ్రీకృష్ణదేవ రాయలు. శ్రీకృష్ణదేవరాయల నిజమైన వారసుడు ఎవరు అన్న చర్చ చరిత్రకారుల మధ్య కొనసాగవచ్చు. కానీ విజయనగర సామ్రాజ్యపు చరిత్ర, సంస్కృతి, సంపద, నిర్మాణాలను కాపాడేందుకు ఎవరు కృషి చేస్తున్నారో... వారే అసలైన వారసులు అన్న భావన అనెగొందిలో అడుగడుగునా కనిపిస్తుంది. రాజసం అనేది కిరీటం ధరించడం వల్ల రాదు. ఒక నాగరికత జ్ఞాపకాలను భవిష్యత్తుకు అందించడం వల్లే వస్తుంది. కర్ణాటకలోని కొప్పల్ జిల్లాలో, హంపికి ఎదురుగా ఉన్న అనెగొంది గ్రామం... విజయనగర సామ్రాజ్యపు తొలి కేంద్రాల్లో ఒకటిగా చరిత్రకారులు పేర్కొంటారు. తళ్లికోట యుద్ధం తర్వాత హంపి విధ్వంసమయ్యాక రాజవంశీకులు పెనుగొండ, చంద్రగిరి, వెల్లూరు, శ్రీరంగపట్నం దాటి చివరకు అనెగొందిలో స్థిరపడ్డారని కుటుంబ చరిత్ర చెబుతోంది.

**"రాయల వంశం పేరే కాదు బాధ్యత కూడా మాదే"**

తనను విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల వంశంలో 19వ తరానికి చెందినవాడిగా పరిచయం చేసుకునే ఈ శ్రీ కృష్ణదేవరాయలు రాజసం అంటే అధికారం కాదని, వారసత్వాన్ని కాపాడే బాధ్యత అని చెబుతుంటారు. ఆయన తాతగారు దర్బార్ రాజా కృష్ణదేవరాయ. నాయనమ్మ రాణి లాల్‌కుమారి భాయ్ మధ్యప్రదేశ్‌లోని నర్సింఘడ్ రాజ కుటుంబానికి చెందినవారు. తండ్రి అచ్యుత దేవరాయ, తల్లి చంద్రకాంత దేవి. ఇంజనీరింగ్ పూర్తి చేసిన ఆయన దాదాపు పదిహేనేళ్లు అమెరికాలో గడిపి, తండ్రి మరణం తర్వాత 2008లో తిరిగి స్వదేశానికి వచ్చారు. చాలామంది విదేశాల్లోనే స్థిరపడిపోతారు. కానీ ఆయన మాత్రం పూర్వీకుల చరిత్రను కాపాడే మార్గాన్ని ఎంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లో జిల్లాల పునర్వ్యవస్థీకరణ సమయంలో ఆయన అప్పటి ప్రభుత్వానికి ఒక లేఖ కూడా రాశారు. ఒకప్పుడు తమ వంశస్థుల రెండో రాజధానిగా ఉండే పెనుగొండను జిల్లా కేంద్రంగా చేస్తూ శ్రీకృష్ణదేవరాయల పేరిట ఒక జిల్లాను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.

**హీరే దివానాతో చరిత్రకు మళ్లీ ఊపిరి**

అనెగొందిలోని "హీరే దివానా" బంగ్లా కేవలం ఒక భవనం కాదు... అది ఒక యుగానికి ప్రతీక. శతాబ్దాల నాటి ఆ రాజభవనం కాలగమనంలో శిథిలావస్థకు చేరింది. దానిని ఆధునిక నిర్మాణంగా మార్చేయడం కాకుండా ఆనాటి నిర్మాణ శైలిని అలాగే నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. సిమెంట్ ఉపయోగించకుండా సున్నంతో గోడలు నిర్మించడం, పాతకాలపు కలపనే తెప్పించడం, సంప్రదాయ శిల్పకళను కాపాడడం వంటివన్నీ చరిత్రను మళ్లీ జీవంతో నిలబెట్టే ప్రయత్నంలా కనిపిస్తున్నాయి.

**కత్తులు, గ్రంథాలు, విగ్రహాలకు భద్రత**

రాజవంశ పూర్వీకులు వాడిన కత్తులు, పాత ఆయుధాలు, పంచలోహ విగ్రహాలు, అరుదైన గ్రంథాలు ఇవన్నీ భవిష్యత్తు తరాలకు అందేలా ప్రత్యేకంగా భద్రపరిచే ఏర్పాట్లు చేస్తున్నారు. పాత లైబ్రరీలో ఉన్న సాహిత్య సంపదను మరింత సురక్షితంగా ఉంచేందుకు కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

చరిత్రను చదవడం ఒక విషయం అయితే... ఆ చరిత్రను కళ్లారా చూసే అవకాశం కల్పించడం మరో విషయం. "రాజవంశం పేరు చెప్పుకుని పబ్బం గడపడం సరికాదు. పదిమందికి ఉపయోగపడే పని చేయాలి" అన్న ఆయన మాటల్లోనే అసలైన రాజసం కనిపిస్తుంది. అందుకే 1970 నుంచి నడుస్తున్న 'దీపాయన' పాఠశాలను కొనసాగిస్తూ తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్య అందిస్తున్నారు. తన పిల్లలను కూడా అదే పాఠశాలలో చదివించడం ద్వారా సేవా భావాన్ని ఆచరణలో చూపిస్తున్నారు.

# నా జీవితాశయం ఇదే.. ఈ నాలుగు కార్యక్రమాలే నా ప్రాధాన్యం: సీఎం చంద్రబాబు

- పరిశుభ్రత, పేదరిక నిర్మూలన, జనాభా పెరుగుదల, భూ రికార్డుల ప్రక్షాళనే తన ప్రాధాన్యతలని స్పష్టం చేసిన సీఎం
- రాష్ట్రవ్యాప్తంగా 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన చంద్రబాబు
- ఉత్తరాంధ్ర నుంచి వలసలు పోవద్దు, ఉత్తరాంధ్రకే వలసలు రావాలన్నదే తన సంకల్పమని వెల్లడి
- గత ప్రభుత్వ పాలనను 'గొడ్డలి పార్టీ'గా అభివర్ణిస్తూ, విధ్వంసానికి, అభివృద్ధికి ఉన్న తేడాను గమనించాలని ప్రజలకు పిలుపు
- నరసన్నపేట నియోజకవర్గానికి పలు అభివృద్ధి పనులను మంజూరు చేస్తూ వేదికపై నుంచే హామీ



శ్రీకాకుళం మే 16 : శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రభుత్వ దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. తన మనసుకు దగ్గరైన నాలుగు కార్యక్రమాలే రాష్ట్ర భవిష్యత్తుకు మూలస్తంభాలని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రాన్ని పరిశుభ్రంగా మార్చే 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర', పేదలకు అండగా నిలిచే సంక్షేమ పథకాలు, జనాభా సమతుల్యత, భూ రికార్డుల ప్రక్షాళన తన జీవితాశయమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించి, రాష్ట్రాన్ని చెత్త రహితంగా మార్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

**నా జీవితాశయం ఇదే.. నాలుగు కార్యక్రమాలే నా ప్రాధాన్యం**

ప్రజల అభిమానాన్ని చూస్తుంటే ఎంత కష్టపడినా తక్కువేననిపిస్తోందని చంద్రబాబు తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "నా మనసుకు దగ్గరైన నాలుగు కార్యక్రమాలు ఉన్నాయి. మొదటిది రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచే స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర. రెండోది నెల మొదటి తారీఖున పేదలకు పింఛన్లు అందించి వారి బాగోగులు తెలుసుకోవడం. మూడోది జనాభా నియంత్రణ పేరుతో గతంలో జరిగిన పొరపాటును సరిదిద్ది, పిల్లల్ని సంపదగా భావించడం. అందుకే మూడో బిడ్డకు రూ.30,000, నాలుగో బిడ్డకు రూ.40,000 అందిస్తున్నాం. నాలుగోది, గొడ్డలి పార్టీ నాశనం చేసిన భూ రికార్డులను బ్లాక్‌చైన్ టెక్నాలజీతో ప్రక్షాళన చేసి, 2027 మార్చి నాటికి భూతగాదాలు లేని రాష్ట్రంగా మార్చడం" అని తన లక్ష్యాలను వివరించారు.

**స్వచ్ఛాంధ్ర ఉద్యమం.. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ప్రారంభం**

స్వచ్ఛాంధ్ర కార్యక్రమం 17వ సారి నిర్వహిస్తున్నామని, దీని ద్వారా రాష్ట్రంలో మార్పు కనిపిస్తోందని చంద్రబాబు అన్నారు. "స్వచ్ఛత అంటే రోడ్లు, ఇళ్లు శుభ్రంగా ఉండటమే కాదు, మన ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలి. గత ఐదేళ్లలో రాష్ట్రంలో పేరుకుపోయిన 86 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్‌ను క్లియర్ చేయడానికి 23 నెలలు పట్టింది. జూన్ నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త లేకుండా చేసే బాధ్యత మాది" అని హామీ ఇచ్చారు. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు, వ్యర్థాల సేకరణకు 'స్వచ్ఛ రథం', పాఠశాలల్లో 'నెట్ జీరో' విధానం వంటి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నెల రోజుల పాటు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.

**ఉత్తరాంధ్ర నుంచి వలసలు కాదు.. ఉత్తరాంధ్రకే వలసలు రావాలి**

ఉత్తరాంధ్ర అభివృద్ధిపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. "ఒకప్పుడు దేశంలో ఏ నగరానికి వెళ్లినా శ్రీకాకుళం కాలనీ ఉండేది. ఈ పరిస్థితి మారాలి. ఉత్తరాంధ్ర నుంచి వలసలు పోవడం కాదు, ఉత్తరాంధ్రకే వలసలు రావాలి. ఇదే నా సంకల్పం" అని ఆయన స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్, మూలపేట పోర్ట్, డేటా సెంటర్లు, ఐటీ కంపెనీలతో ఉత్తరాంధ్ర దశ, దిశ మారుతోందన్నారు.

2లో

# అంగరంగ వైభవంగా విజయస్వప్న పుట్టినరోజు వేడుకలు

## - ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

## - కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం





మదనపల్లె (ప్రజా సీమ) : వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్,1వ వార్డ్ టిడిపి నాయకులు ఇడగొట్టి రెడ్డి శేఖర్ (డ్యాన్స్ రెడ్డెప్ప),మల్లీశ్వరిల కుమార్తె విజయస్వప్న పుట్టినరోజు వేడుకలు శుక్రవారం రాత్రి పండుగ వాతావరణంలో జరిగాయి.నీరుగట్టువారిపల్లె అన్నా క్యాంటీన్ వద్ద జరిగిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరు కాగా టిడిపి నాయకులు,బంధుమిత్రులు తరలివచ్చారు.ముందుగా ఎమ్మెల్యేకి డ్యాన్స్ రెడ్డి శేఖర్ ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం పలికారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి స్వయంగా ఎమ్మెల్యే విజయ స్వప్న,ఆమె భర్త రేపన శివ,డ్యాన్స్ రెడ్డి శేఖర్లకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి డ్యాన్స్ రెడ్డి శేఖర్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.వారి కుటుంబ సభ్యులు సైతం పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారన్నారు.ఓవైపు పార్టీ కార్యక్రమాలు,మరోవైపు సేవా కార్యక్రమాలతో డ్యాన్స్ రెడ్డి శేఖర్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని ప్రశంసించారు.ఆయన కుమార్తె విజయస్వప్న పుట్టినరోజు వేడుకలకు హాజరు కావడం ఆనందంగా ఉందని,భవిష్యత్తులో ఈమె ఉన్నత స్థితికి ఎదగాలని తద్వారా తల్లిదండ్రుల కీర్తిప్రతిష్టలను పెంచాలని ఆకాంక్షించారు.డ్యాన్స్ రెడ్డి శేఖర్ తనకు వ్యక్తిగతంగా మంచి సన్నిహితుడని గుర్తు చేశారు.అదేవిధంగా విజయ స్వప్న,రేపన శివ దంపతులను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం డ్యాన్స్ రెడ్డెప్ప మాట్లాడుతూ ప్రజల అభిమాన నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా తన కుమార్తె పుట్టినరోజు వేడుకలకు హాజరై ఆశీర్వదించడం ప్రత్యేక అనుభూతిని ఇచ్చిందన్నారు.ఓవైపు నియోజకవర్గం అభివృద్ధి,మరోవైపు నాయకులు,కార్యకర్తల శ్రేయస్సు కోసం పరితపిస్తున్నారని కొనియాడారు.ఆయన సారధ్యంలో పనిచేయడం గర్వంగా ఉందన్నారు.చివరగా స్థానిక ప్రజలు,టిడిపి కార్యకర్తలకు విందు భోజనం వడ్డించారు.ఈ కార్యక్రమంలో యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,ఎం.వేమయ్య,బెల్లె రెడ్డి ప్రసాద్,కంచెర్ల మల్లికార్జున నాయుడు,బాలవాలి శేఖర్,బాలు,రమేష్ రెడ్డి,అంగడి శ్రీనివాసులు,సాంబశివ,వెంకటేష్,ప్రసాద్,అశోక్ యాదవ్,రమేష్ యాదవ్,రవి యాదవ్,పల్లపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మందగిరి శనీశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు

## - ఆలయ అర్చకులు సుబ్రమణ్యం శర్మ





సిద్ధవటం (ప్రజా సీమ ) : కడప చెన్నై జాతీయ రహదారి కనుములో పల్లె సమీపాన వెలసిన శ్రీశ్రీశ్రీ మందగిరి శనీశ్వరుని ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి కను మ లోపలి గ్రామ సమీపాన వెలసిన శ్రీ శ్రీ శ్రీ మందగిరి శనీశ్వర స్వామి ఆలయానికి శనీశ్వర స్వామి జయంతి, అమావాస్య కావడంతో భక్తులు కడప, ప్రొద్దుటూరు, కమలాపురం రాజంపేట, బద్వేలు, సిద్ధవటం మండలాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు చేశారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సిద్ధవటం సుబ్రహ్మణ్యం శర్మ మాట్లాడుతూ శనీశ్వరుని స్వామి జయంతి వేడుకలు సందర్భంగా మూల విరాట్ విగ్రహానికి తైలాభిషేకం, వంటి విశేషమైన పూజలు నిర్వహించామని భక్తులు తమ శని గ్రహ దోష నివారణ కొరకై పూజలు నిర్వహించారని తెలిపారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు తిరుమలయ్య పాల్గొన్నారు

# చిన్న ప్రైవేట్ పాఠశాలలకు నిబంధనలు సడలించాలి

## - యాజమాన్యం అనుమతి లేకుండా పేర్లు తొలగించడం అభ్యంతరకరం

## - ప్రేమ్సా అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో డీఈఓకి వినతి





మదనపల్లె (ప్రజా సీమ) : గుర్తింపు పొందిన ప్రైవేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలల సంఘం ఆధ్వర్యంలో అన్నమయ జిల్లా కేంద్రం మదనపల్లెలో డిఈఓ సుబ్రహ్మణ్యంను కలసి వినతిపత్రం అందజేయడం జరిగిందని ప్రేమ్సా అధ్యక్షులు లక్ష్మీ నారాయణ తెలిపారు.శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు డీఈఓ కార్యాలయంలో ప్రేమ్సా సభ్యులతో వెళ్లి డీఈఓను కలుసుకున్నారు.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ చిన్న బడ్జెట్ స్కూల్స్ విషయంలో ప్రభుత్వం నిబంధనలు సడలించాలని డీఈఓను కోరారు.2026 - 27 నూతన విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు సంబంధించి ప్రస్తుత పాఠశాల యాజమాన్యాన్ని సంప్రదించిన తర్వాతనే కొత్త ఎన్రోల్మెంట్లు నమోదు చేయాలని కోరారు.అంతే కాకుండా ఎల్.కె.జి మరియు యూకేజీలు పాఠశాలల్లో గత సంవత్సరం ఇచ్చిన అనుమతులు యధావిధిగా కొనసాగించాలని కోరారు.ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం అనుమతి లేకుండా వారి వివరాలు లేకుండా విద్యార్థుల పేర్లను తొలగించి,వాటిని పిల్లల సమాచారంలో చేర్చడమంటే భవిష్యత్తులో పాఠశాల కార్యకలాపాలకు ముప్పుగా పరిగణించబడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.పాఠశాలలు ఇలాగే కొనసాగితే,భవిష్యత్తులో తక్కువ బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు కుప్పకూలిపోతాయిని పేర్కొన్నారు.ఇది సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధమని గుర్తుచేశారు.విద్యార్థి ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ లేదా ఇతర పాఠశాలలో చేరాలంటే ఫీజులో కనీసం 50 శాతం చెల్లించి టిసి తీసుకోవాలని ఉన్న నిబంధన గుర్తు చేశారు.టీసి తీసుకున్న అనంతరమే ఆ విద్యార్థి చేరే పాఠశాలల చైల్డ్ ఇన్ఫోలో పేర్లు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు.అయితే ప్రస్తుత విద్యా సంవత్సరంలో పాఠశాలలో చేరాలంటే ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు అనుమతి అవసరం లేదని ఆదేశాలు జారీ చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.ఇలాంటి నిర్ణయాలు ప్రైవేట్ పాఠశాల ల మనవడికే ముప్పును తీసుకొస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయాలపై విద్యాశాఖ పునఃపరిశీలన చేసి ప్రయివేటు విద్యాసంస్థల మనుగడకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల కరస్పాండెంట్లు ప్రసాద్ బాబు,గోపాల్ రెడ్డి,రాందాస్,శంకర్ యాదవ్,వెంకటేష్,శ్రీలత,మొరుంపల్లి సహదేవరెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఎల్పిజి సిలిండర్ల వినియోగంపై అధికారుల తనిఖీలు

## తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలు



చిట్వేలి(ప్రజా సీమ) : తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు చిట్వేలి మండల పరిధిలోని వాణిజ్య సంస్థల్లో గృహ వినియోగ ఎల్పిజి సిలిండర్ల అక్రమ వినియోగాన్ని నివారించుటకు ప్రత్యేక బృందంగా ఏర్పడి తనిఖీలు నిర్వహించామని. సి ఎస్, డిటి, డి శ్రీనివాసులు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నిఖిల్ కుమార్, వీఆర్వోలు సునీల్, నరసింహులు, అన్నారు. శనివారం, మండలంలోని పలు హోటల్లు టీ దుకాణాలు వంటి వాటిపై గృహ వినియోగదారులు వినియోగించే ఎల్పిజి సిలిండర్ల పై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ తనిఖీలలో వాణిజ్య అవసరాలకు గృహ వినియోగ ఎల్పిజి సిలిండర్లు వినియోగిస్తున్నట్లు గుర్తించామన్నారు. గుర్తించబడిన నేపథ్యంలో సంబంధిత సంస్థల నుండి మొత్తం ఆరు గృహ వినియోగ ఎల్పిజి సిలిండర్లు వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నామన్నారు. వాటిని సంబంధిత గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులకు అప్పగించడం జరిగిందన్నారు. గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం ఎల్పిజి గ్యాస్ చట్ట ప్రకారం నేరమన్నారు. ఈ విధంగా నిబంధనలకు విరుద్ధమని తెలిపారు ఇటువంటి అక్రమ వినియోగాలపై నిరంతర తనిఖీలు కొనసాగించబడతాయని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మరియు వ్యాపార సంస్థల యాజమానులు గ్యాస్ వినియోగంలో ప్రభుత్వ నిర్బంధంలో పాటించి వినియోగదారులు అధికారులకు సహకరించాలని కోరారు. హోటల్లో , టీ దుకాణాలు, పానీ పూరి బండ్లు, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలు, వారు ఇంటిలో వాడే గృహాలకు సంబంధించిన సిలిండర్లను వినియోగిస్తే ఇలాంటివారు మరోసారి పట్టుపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కూడా హెచ్చరించారు. గృహాలలో వినియోగించుకునే ప్రజలు నిబంధనలు పాటించక తప్పదని వాటిని మరి వేరే విధానం వినియోగించే వారికి విక్రయించిన అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని కూడా హెచ్చరించారు. ప్రస్తుత తనిఖీల్లో ఆరు సిలిండర్లు దొరికాయని ఈ యొక్క తనిఖీలు ఒక్కరోజుతో ఆగవని ఎప్పటి పడితే అప్పుడు నిరంతరాయంగా అధికారుల తనిఖీలు ఉంటాయని కూడా వెల్లడించారు. కార్యక్రమంలో అధికారులు గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన పెట్రోల్,డీజిల్ ధరలపై మంత్రి లోకేష్ ఇప్పుడు స్పందించాలి

## - కూటమి ప్రభుత్వ విధానాలతో సామాన్యులకు తిప్పలు

## - వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు





మదనపల్లె (ప్రజా సీమ) : పెరిగిన పెట్రోలు డీజిల్ ధరలను మంత్రి లోకేష్ ఎప్పుడూ తగ్గిస్తారంటూ మదనపల్లె వైఎస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ సూటిగా ప్రశ్నించారు.నాడు దేశవ్యాప్తంగా పెరిగిన పెట్రోల్,డీజిల్ ధరలు వైకాపా ప్రభుత్వం, జగన్మోహన్ రెడ్డి పెంచినట్లు ట్రోల్స్ చేసిన మీకు నేడు పెరిగిన ధరలపై ఏమీ సమాధానం చెబుతారని,గతంలో పెట్రోలు బంకు వద్ద లోకేష్ చూపిన ధరల ఫోటోను చూపించారు. నాడు వేళ్తెత్తి చూపిన మీరు,నేడు కూడా చూపండని చురకలు అంటించారు.దేశంలోనే అత్యధికంగా ఆంధ్రరాష్ట్రంలో పెట్రోలు డీజిల్ ధరలు చేరాయని అన్నారు.పెరిగిన పెట్రోలు,డీజిల్ ధరలతో రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పెరిగిన ధరలు తగ్గిస్తారు,లేదా తగ్గేంత వరకు వైఎస్సార్సీపీ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వం పెట్రోలుపై 3.29పై,డీజిల్ పై 3.14పై పెంచిందన్నారు.ఏపీలో పెట్రోల్ లీటరు 113,డీజిల్ రూ.101 చేరిందని తెలిపారు.రవాణా రంగం కుదేలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.పశ్చిమాసియా యుద్ధ పరిస్థితులను అడ్డం పెట్టుకుని కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ధరల పెంపు చేసిందన్నారు.నాటి వైకాపా ప్రభుత్వంపై సీఎం చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ చేసిన విమర్శలు,ప్రచారంపై మండిపడ్డారు.మీ వరకు వచ్చే సరికి నోరు మెదపడం లేదని,ధరలు తగ్గించి ప్రజలపై భారం తగ్గించాలని,లేనిపక్షంలో ప్రజల పక్షాన ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# నా జీవితాశయం ఇదే.. ఈ నాలుగు కార్యక్రమాలే నా ప్రాధాన్యం: సీఎం చంద్రబాబు

పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులైన మధ్యవలస స్టేజ్-2, హీరమండలం ఎత్తిపోతల, వంశధార, జంఝావతి ప్రాజెక్టులను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని క్యాలెండర్ ప్రకటించారు. 60 ఏళ్ల కల అయిన నేరేడి బ్యారేజ్‌ను ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**అవార్డుల అభినందనలు.. నరసన్నపేటకు వరాలు**

జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీలుగా నిలిచి అవార్డులు సాధించిన అధికారులను, ప్రజాప్రతినిధులను చంద్రబాబు వేదికపై నుంచి అభినందించారు. దేశంలోనే 8 అవార్డులు సాధించి పంచాయతీరాజ్ శాఖ నంబర్ వన్‌గా నిలిచిందని కొనియాడారు.

ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే రమణమూర్తి విజ్ఞప్తి మేరకు, నరసన్నపేటలోని రాజుల చెరువు ఆధునికీకరణ, ఓల్డ్ ఎన్హెచ్ రోడ్డు విస్తరణ, శ్రీముఖలింగం ఆలయ ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించడం వంటి పలు అభివృద్ధి పనులకు అక్కడికక్కడే ఆమోదం తెలిపారు. ఎర్రన్నాయుడు పార్క్ కేసును పరిష్కరించే బాధ్యతను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు అప్పగించారు.

**లెక్కలతోనే నా పాలన.. అధికారులకు మార్కులు, క్లాసులు**

తన ప్రసంగంలో భాగంగా ముఖ్యమంత్రి, శ్రీకాకుళం జిల్లా అధికారుల పనితీరుపై డేటాతో సహా సమీక్ష నిర్వహించారు. “50 ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి రాష్ట్ర సగటు 72.96% ఉండగా, శ్రీకాకుళం జిల్లాలో 75.2% ఉండటం అభినందనీయం” అని కలెక్టర్‌ను, అధికార యంత్రాంగాన్ని ప్రశంసించారు. రీ-సర్వే, తాగునీరు, బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ వంటి విభాగాల్లో మెరుగైన పనితీరు కనబరిచిన వారిని అభినందిస్తూనే, ఆర్టీసీ బస్ సర్వీసులు, గంజాయి నియంత్రణ, సీఎం రిలీఫ్ ఫండ్ అమలులో వెనుకబడిన శాఖల అధికారులను హెచ్చరించారు. పనితీరు మెరుగుపరుచుకోవాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**గొడ్డలి పార్టీతో జాగ్రత్త.. విధ్వంసం, అభివృద్ధికి తేడా ఇదే**

గత ప్రభుత్వ పాలనను ‘గొడ్డలి పార్టీ’గా అభివర్ణిస్తూ చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. “అధికారం అంటే విధ్వంసం కాదు, ప్రజల జీవితాలను మార్చే అవకాశం. గత ఐదేళ్లు ప్రభుత్వ టెర్రరిజం, కబ్జాలు, అరాచకాలతో ఉత్తరాంధ్ర అభివృద్ధి కుంటుపడింది. బాబాయ్‌ని గొడ్డలితో చంపి, ఆ నింద నాపై వేసి ఎన్నికల్లో గెలిచారు. అలాంటి వారి కొత్త నాటకాలతో మళ్లీ వస్తారు, జాగ్రత్తగా ఉండాలి” అని ప్రజలను హెచ్చరించారు. విధ్వంసానికి, అభివృద్ధికి మధ్య ఉన్న తేడాను గమనించి, రాష్ట్ర భవిష్యత్తు కోసం అభివృద్ధికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

# పుల్లంపేట లో స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహణతడి--
# పొడిచెత్తవేరుచేయడంపైఅవగాహనప్లాస్టిక్వినియోగంత్యజించాలని ప్రతిజ్ఞ






పుల్లంపేట ప్రజాసీమ: పుల్లంపేట మండల పరిధిలోని పుల్లంపేట గ్రామ పంచాయతీలో మూడవ శనివారాన్ని పురస్కరించుకుని స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాల్సిన అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పశుపక్షులు, పర్యావరణం మరియు మానవాళికి కలిగే నష్టాలను వివరించి, ప్లాస్టిక్ వినియోగాన్ని త్యజించాలని ప్రజలందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నాగలపురిగట్టు వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి జనార్ధన్, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు మరియు స్వయం సహాయక బృంద సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మడగలం శ్రీనివాసులు నియామకం
## జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన మడగలం శ్రీనివాసులు.. కార్యకర్తల్లో హర్షాతిరేకం



ప్రజా సీమ న్యూస్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మడగలం శ్రీనివాసులును పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమించారు. ఈ సందర్భంగా మడగలం శ్రీనివాసులు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ గౌరవ బాధ్యత అప్పగించిన పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ పదవి రావడానికి సహకరించిన కొరముట్ల శ్రీనివాసులు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డి, ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ముద్దా బాబుల్ రెడ్డి, కొల్లం గంగిరెడ్డితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. 2029 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చూడడమే లక్ష్యంగా తన శక్తి మేరకు అహర్నిశలు కృషి చేస్తానని మడగలం శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ నియామకంపై పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. గతంలో ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్‌గా సేవలందించిన మడగలం శ్రీనివాసులకు మరో కీలక పదవి లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, సామాన్య కార్యకర్తలను గుర్తించి ప్రోత్సహించే పార్టీగా వైఎస్సార్సీపీ నిలుస్తోందని కొనియాడారు.

# పుల్లంపేట పీహెచ్సీపై జిల్లా అధికారుల ఆకస్మిక తనిఖీ
## - జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమం

పుల్లంపేట ప్రజాసీమ న్యూస్ : తిరుపతి జిల్లా పుల్లంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి సెల్వియా సోలోమన్ మరియు జిల్లా వ్యాధి నిరోధక అధికారి శాంతి కుమారి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక వైద్యాధికారులు డాక్టర్ శేఖర్, డాక్టర్ అశ్విని చంద్ర సమక్షంలో ఓపీ, ఐపీ సేవలు, మాతా-శిశు ఆరోగ్య సేవలు, వ్యాధి నిరోధక టీకాలు, హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ తదితర సేవలతో పాటు రికార్డులు, నివేదికలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలా ప్రతి సిబ్బంది కృషి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం మరియు స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సందర్భంగా పీహెచ్సీలో డెంగ్యూ నివారణ పై ప్రతిజ్ఞ చేయించి, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్సానేశేఖర్మాట్లాడుతూ"పరిశీలించండిశుభ్రంచేయండి--మూతలు పెట్టండి" అనే నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. డెంగ్యూ వ్యాధి ఏడిస్ ఈజిప్టీ దోమ ద్వారా వ్యాపిస్తుందని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండాజాగ్రత్తలు తీసుకోవాలని వైద్యసిబ్బంది గ్రామాలలో ప్రజలకు అవగాహనపెంపొం దించాలని తద్వారావచ్చే వ్యాధులనుముందుగానే నివారించవచ్చు చ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశ్విన్ చంద్ర మండల సూపర్వైజర్లు, సుబ్బారెడ్డిమహేష్.లక్ష్మీనారాయణమ్మ ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






# ఖర్చులు తగ్గించుకోవాలని ప్రజలకు చెప్పడం కాదు.. ప్రభుత్వం ఆచరించి చూపాలి
## - పొదుపు మంత్రం ప్రభుత్వం నుండే మొదలుకావాలి
## - వైఎస్ఆర్సిపి టి.యు.సి నాయకులు సిగమాల సతీష్ రెడ్డి




రైల్వే కోడూరు (ప్రజా సీమ సామాన్య ) పొదుపు పాటించాలని, ప్రజలకు ఉచిత సలహాలు ఇచ్చే ముందు ప్రభుత్వం ఆచరించి చూపెట్టాల్సిన అవసరం ఉందని వైఎస్ఆర్సిపి టియుసి తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ అధ్యక్షులు సిగమాల సతీష్ రెడ్డి (రామచంద్రారెడ్డి) ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలు రోజువారీ ఖర్చులు తగ్గించుకోవాలని, బంగారం కొనవద్దని, సైకిళ్లపై ప్రయాణించాలని, అవసరం లేని ప్రయాణాలు తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునివ్వడం హాస్యాస్పదం గా ఉందని సతీష్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రచార సమయంలో "సంపదను పెంచుతాను, పంచుతాను" అని చెప్పిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై అదనపు భారం మోపడం సమంజసం కాదన్నారు. ప్రజలకు సలహాలు ఇచ్చే ముందు ప్రభుత్వం కూడా వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక విమానాల వినియోగం వంటి దుబారాలను తగ్గించుకుంటారా? అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న అవకతవకల కారణంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలపై పన్నుల భారం మోపితే రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ప్రజలు బంగాళాఖాతంలో విసిరేయడం ఖాయమని, ఇప్పటికే ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత మొదలైందని, పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించక పోతే ప్రజలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని సతీష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు మల్లారపు రవి ప్రకాష్ నాయుడు
## - రైతుల కోసం, పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నేతకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ





కలకడ(ప్రజా సీమ) :తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు మల్లారపు రవి ప్రకాష్ నాయుడు జన్మదిన వేడుకలు కలకడ మండలంలో ఘనంగా నిర్వహించబడాయి. బీజేపీ కలకడ మండల నాయకులు భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని రవి ప్రకాష్ నాయుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి మల్లారపు రవి ప్రకాష్ నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఆయన చేసిన కృషి కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు. పార్టీ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్న నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. రైతు సమస్యల పరిష్కారంలో కూడా మల్లారపు రవి ప్రకాష్ నాయుడు ముందుండి పోరాడుతున్నారని నాయకులు పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ దృష్టికి అనేక సమస్యలను తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజలకు చేరువైన నాయకుడిగా ఆయన పేరు సంపాదించుకున్నారని తెలిపారు. పార్టీకి ఆయన చేసిన సేవలు ఎనలేని ఆత్మగౌరవాన్ని తీసుకువచ్చాయని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. కష్టకాలంలో కూడా పార్టీని వీడకుండా కార్యకర్తలను సమన్వయం చేస్తూ ముందుకు తీసుకెళ్లిన తీరు ఆదర్శప్రాయమని కొనియాడారు. యువత, రైతులు, సాధారణ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అందరి మనసులు గెలుచుకున్న నాయకుడిగా మల్లారపు రవి ప్రకాష్ నాయుడు నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శి సిబ్బల చంద్రమోహన్, మాజీ సర్పంచ్ విశ్వనాథ నాయుడు, మాజీ సర్పంచ్ త్యాగరాజులు, మాజీ సర్పంచ్ కోట రమణ, మైనార్టీ మండల నాయకులు జిలాని భాష, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముబారక్ అలీతో పాటు పలువురు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ జన్మదిన సందర్భంగా అన్నదానం
## - పీలేరులో 500 మందికి ఉచిత అల్పాహారం, భోజనం పంపిణీ



పీలేరు (ప్రజా సీమ) : మాజీ రాజ్యసభ సభ్యుడు, ఆర్యవైశ్యుల ఆరాధ్యుడు అయిన టి జీ వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని పీలేరులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పీలేరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, ఆర్యవైశ్య మహాసభ రాయలసీమ జోన్ చైర్మన్ బలసా వేణుగోపాల్ ఆధ్వర్యంలో శనివారం పీలేరు పట్టణంలోని అన్నా క్యాంటీన్‌లో ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి పీలేరు ఎమ్మెల్యే ప్రత్యేక కార్యదర్శి సత్యకుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మీకర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనాన్ని పట్టణంలోని సుమారు 500 మంది ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బలసా వేణుగోపాల్ మాట్లాడుతూ, టీజీ వెంకటేష్ ఆర్యవైశ్యుల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్యులు ఆయన జన్మదినాన్ని ఆనందంగా జరుపుకుంటున్నారని, అందులో భాగంగానే పీలేరులో పేదలతో ఈ సంతోషాన్ని పంచుకుంటున్నామని అన్నారు. టీజీ వెంకటేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాణిపాకం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యులు ముప్పల నరసింహులు శెట్టి, చింతలపల్లి రాజేష్, తులసీ కృష్ణ, దేవతి రవి, బాలసుబ్రమణ్యం, జేవి అరవింద్, సోమిశెట్టి సురేష్ బాబు, గణపతి, నాగరాజు, గాజుల

# ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## డెంగ్యూ పై ప్రతిజ్ఞ సిద్ధవటంలో ర్యాలీ





సిద్ధవటం ప్రజా సీమ : జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా పి కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రంగ లక్ష్మి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు మండల కేంద్రమైన సిద్ధవటం లోని ఎగువ పేట బస్టాండ్ కూడలి నుండి పోలీస్ లైన్ క్రాస్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా శనివారం మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి రాత్రి వేళలో ఎడిస్, ఈజిప్ట్ దోమ కుట్టడం వల్ల డెంగ్యూ జ్వరం వస్తుందని జ్వరం బారిన పడకుండా ప్రతి ఒక్కరూ ప్రతి శు క్రవారం ఫ్రైడే డ్రై డే పాటించి మీ గృహాలలో ఉన్న నీటిని తొలగించి మరల నీటిని పట్టుకోవడం వల్ల దోమలు ఉత్పత్తి చెందవని ఇలా చేయడం వల్ల మలేరియా డెంగ్యూ, చికెన్ గున్యా వైరల్ ఫీవర్ లాంటివి జ్వరాల బారిన పడకుండా ఉండవచ్చని ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రత తప్పకుండా పాటించాలని ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ఉండాలని ప్రతిజ్ఞ చేయించామని తెలిపారు రాత్రి వేళలో ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని గృహాల పరిసర ప్రాంతాలలో నీరు నిలువ లేకుండా ఉంచాలని తెలిపారు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనరసమ్మ, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు హెల్త్ సూపర్వైజర్ మౌలాలి, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, ఎం.ఎల్ హెచ్పి, లోకేశ్వరి, ఆరోగ్య కార్యకర్తలు అంజనమ్మ, శారద ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఏపీ ఫైబర్ వినియోగదారులకు తప్పని కష్టాలు

## -ప్రభుత్వ నిబంధనలు పాటించని కేబుల్ ఆపరేటర్లు




చిట్వేలి(ప్రజా సీమ) :రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని 2014 అప్పటి టిడిపి ప్రభుత్వం ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ముందు చూపుతో ఏర్పాటు చేసిన ఏపీ ఫైబర్, ఇందులో వినోదాలు, వార్తలు, ప్రభుత్వానికి సంబంధించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇంటర్నెట్ సౌకర్యంవస్తూ ఉంటాయి. దినికి అప్పట్లో 1 49 ,రూపాయలకు ప్రారంభించారు. వినియోగదారుల దగ్గర నాలుగు వేల రూపాయల తీసుకుని. కనెక్షన్ ఇచ్చారు. ఎప్పుడు కరెంటు ఆఫ్ అయితే కనెక్షన్ కట్ వినియోగదారులు వేచి చూడాల్సిన పరిస్థితి అది అలా ఉండగా ఆపరేటర్లకు చిట్వేలి మండల కేంద్రంలో రెండు విభాగాలుగా ఆపరేటర్లు వినియోగదారులను పంచుకున్నారు. ప్రతి నెల 350 రూపాయలు వసూలు చేస్తారు. కానీ ప్రసారాలు రాకుండా నెట్వర్క్ రాకుండా వారాల కొద్ది వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వానికి సంబంధించిన యొక్క నెట్వర్క్ ఎంతో ముందుకు వెళుతుంది ముందుచూపుతో నారా చంద్రబాబు నాయుడు, ఏర్పాటు చేసింది కదా ఇది మధ్యతరగతి కుటుంబాల వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని చిట్వేలి మండలంలో వాళ్ళు చోట్ల కనెక్షన్లు తీసుకున్నారు. ఈ కనెక్షన్ కు ప్రభుత్వం చెప్పింది ఫోన్ సౌకర్యం ఉ ంటుంది వీడియో కాల్ మాట్లాడవచ్చు రకరకాలైన నిబంధనలు తో కూడినటువంటి కనెక్షన్ ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది జరుగుతుందా అనుకుంటే దానికి విరుద్ధంగా కోతులు తీగలపై ఊగి తెగిపోతే 500 రూపాయలు వసూలు చేసి కనెక్షన్ ఇస్తున్నట్లు సమాచారం. వినియోగదారుడి ఇంటిలో ఏదైనా సమస్య ఎదురైనా వినియోగదారుడు చేతులతో ఏదైనా చేయరాని పని ఆ యొక్క పరికరం పై చేసిన నష్టపరిహారం చెల్లించడంలో తప్పులేదు కానీ ఇక్కడ ఆపరేటర్లు మాత్రం నెట్వర్క్ రాలేదు మా ఇంట్లో టీవీ ఆడలేదు అని పలుమార్లు మొత్తుకున్నా మేమేమి చేసేము పైన వారు అలా ఉన్నారు. ఫైల్ నేమ్ నెట్వర్క్ రాలేదు అన్నమయ్య జిల్లాలో హెడ్ కోటర్లు ఉన్నారు అధికారులు వారి నుండి సరిగా స్పందనలేదని వినియోగదారులకు చెప్పడం చేతులు దులుపుకోవడం జరుగుతుంది. ఆపరేటర్ల లోపాలు చాలానే ఉన్నాయి ప్రభుత్వం ఏపీ ఫైబర్ నెట్వర్క్ ద్వారా వినియోగదారుల దగ్గర స్పీడ్ నెట్ వినియోగదారులకు ఒక ధర కేటాయించింది సాదాసీదాగా వాడుకునే మధ్యతరగతి కుటుంబాల వారికి 350 రూపాయలు చెల్లించి నెలపొడుపున వినియోగించుకునేలా కూడా కల్పించింది. కానీ ఇందుకు విరుద్ధంగా ఏపీ ఫైబర్ నెట్వర్క్ చిట్వేలి మండలంలో రాను రాను ఈ సేవలు కనుమరుగయ్యే అవకాశాలు ఉన్నాయని ప్రతి మాటను ఆపరేటర్లు ప్రభుత్వ అధికారులపై తోసేసి మాట దాటేస్తున్నారు. నెలలో పది రోజులు వినియోగదారుల ఇంట్లో నెట్వర్క్ రాక ఏదో కాసేపు కాలక్షేపంగా చూద్దామనుకున్న టీవీ మూగ పోవడంతో ఒకటికి రెండు సార్లు ఎవరికైతే 350 రూపాయలు ఆపరేటర్కు చెల్లిస్తున్నాము ఆయనకు ఫోన్ చేస్తే రిసికిచ్చుకుంటారు. ఎందుకు ఇలా జరుగుతుంది దీనికి సంబంధించిన ప్రభుత్వ యంత్రాంగం లోపమా లేకపోతే ప్రభుత్వానికి సంబంధించింది కాబట్టి నిర్లక్ష్యమా అర్థం కాక డబ్బులు పెట్టి కనెక్షన్లు తీసుకున్న వినియోగదారులు కలలు పట్టుకునే పరిస్థితి ఏర్పడింది. ఇంకొక కొసమెరుపు ఏంటంటే 86 45 71 99 84, ఈ నెంబర్ నుండి ఎవరైతే ఏపీ ఫైబర్ కనెక్షన్ తీసుకున్నారు. మేము ఆ సంస్థ నుండి చేస్తున్నాము మీకు అంతరాయం కలిగినందుకు చింతిస్తున్నాము ఎన్ని రోజులు మీకు అంతరాయం కలిగిందో తిరిగి జరిగిన రోజులకు మీరు ఎటువంటి రుసుము చెల్లించిన అవసరం లేదని ఫోన్ కాల్స్ ద్వారా కస్టమర్లకు చెబుతున్నారు. ఇవన్నీ కుదరవు మాకు ఇవ్వవలసింది ఇచ్చేసేయ్ మీకు నెట్వర్క్ వస్తే టీవీ చూడు నెట్ వాడుకో మమ్మడిగితే ఏం చేస్తాం అనే విధంగా ఆపరేటర్ల తయారయ్యారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఏపీ ఫైబర్ యొక్క వినియోగదారులకు ప్రభుత్వం ఉన్నత స్థాయి అధికారుల ద్వారా యొక్క సమస్యకు పరిష్కారం చూపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యొక్క ఏపీ ఫైబర్ నెట్వర్క్ వ్యవస్థను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కు ప్రజల నుండి చెడ్డ పేరు రాకుండా చూడవలసిన బాధ్యత ఆ యొక్క సంబంధిత శాఖ అధికారులపై ఉందని వినియోగదారులు అంటున్నారు. ఇస్తాను సారంగా వైర్ తెగిపోతే ఆ కనెక్షన్ ఇచ్చేందుకు 500 రూపాయలు వినూయోగ దారుల నుండి తీసుకోవడం ఎంతవరకు న్యాయమని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చిట్వేలి మండలంలో ఏపీ ఫైబర్ పై జరుగుతున్న విషయాలను ఆరాధిసి వినియోగదారులకు ప్రభుత్వం ఏవైతే అందజేయాలి అని తెలియజేసిందో వాటిని అందజేసి వినియోగదారులకు ప్రభుత్వ అధికారులు అండగా నిలవాలని వినియోగదారులు వేడుకుంటున్నారు.

# వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మలిశెట్టి. వెంకటరమణ

చిట్వేలి (ప్రజా సీమ) : వైయస్సార్సీపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, ఆదేశాల మేరకు వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా తనను నియమించినట్లు చిట్వేలికి చెందిన వైసిపి నాయకులు, మలిశెట్టి వెంకటరమణ శనివారం ,ఉదయం తెలియపరిచారు. పార్టీ నా సేవలను గుర్తించి పదవి ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి, రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథరెడ్డికి,కోడూరు మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులుకు, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డికి, చిట్వేలి గ్రామ మాజీ ఉప సర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్ రెడ్డి,కి మరియు నా పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తా నని మలిశెట్టి వెంకటరమణ, ఈ సందర్భంగా తెలియపరిచారు.



# జన్మభూమి కాలనీలో ఉద్రిక్త వాతావరణం

- పట్టాభూమిలో ప్రహరీ గోడను తొలగించేందుకు యత్నం
- మున్సిపల్ సిబ్బందిని అడ్డుకున్న,యజమాని స్థానికులు
- బాధితులకు అండగా బీసీహెచ్పీఎస్ బోడెం రాజశేఖర్





మదనపల్లె (ప్రజా సీమ) : నీరుగట్టువారిపల్లె జన్మభూమి కాలనీలో (మున్నెప్ప కాలనీ) రిజిస్టర్డ్ స్థలంలో కట్టుకున్న ఇంటికి ప్రహరీ గోడను కూల్చేందుకు శనివారం మున్సిపల్,సచివాలయ సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శిం చారు.నోటీసు ఇచ్చిన 12 గంటల వ్యవదిలోనే జేసీబీతో కూల్చివేతకు యత్నించారు. దీంతో ఇంటి యజమాని వాసుదేవ,కుటుంబ సభ్యులు సచివాలయ సిబ్బంది మధ్యవాగ్వివాదంచోటు చేసు కుంది. జన్మభూమి కాలనీకి చెందిన వాసుదేవ తన ఇంటి చుట్టూ విషసర్పాలు క్రిమికీటకాలు రాకుండా ప్రహరీ గోడ నిర్మించుకున్నారు.అయితే ఆ గోడ హైటెన్షన్ విద్యుత్ లైన్ కింద అక్రమంగా నిర్మించారని,మున్సిపల్ కమిషనర్ ప్రమీల కూల్చివేతకు ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో టిపిఎస్ రెడ్డెమ్మ సచివాలయ సిబ్బందిని వెంట బెట్టుకుని,పోలీస్ ప్రొటెక్షన్ ద్వారా జేసీబీతో ఘటనా స్థలానికి చేరుకున్నారు.అయితే ఇంటి యజమాని వాసు,కుటుంబ సభ్యులు అడ్డుకుని ఈ స్థలాన్ని 1996లో కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకున్నామని,పక్కా సెటిల్మెంట్ ల్యాండ్ అని తెలిపారు.మా స్థలంలో ప్రహరీగోడ నిర్మించుకుంటే ఇంత దారుణానికి ఒడిగట్టడం సబబు కాదన్నారు.ఏదైనా అనుమతులు తీసుకోవాల్సి వస్తే గడువిస్తే తీసుకుంటామని చెప్పారు.ఉద్దేశపూర్వకంగానే మున్సిపల్ కమిషనర్ ఆర్డర్ పాస్ చేసి దౌర్జన్యం చేయడం తగదన్నారు.అయినా టిపిఎస్ రెడ్డెమ్మ పోలీసులపై ఒత్తిడి తీసుకొచ్చి జేసీబీతో కూల్చేందుకు యత్నించారు.సమాచారం అందుకున్న బీసీ హక్కుల పోరాటసమితి వ్యవస్థాపకులు బోడెం రాజశేఖర్ సంఘటనా స్థలానికి చేరుకుని మున్సిపల్ సిబ్బంది దౌర్జన్యానికి అడ్డుపడ్డాడు.ఫోన్ ద్వారా పబ్లిక్ ప్రాసిక్యూటరును సలహా కోరగా కోర్టు ఆర్డర్ ఇస్తే తప్ప కూల్చివేసే హక్కు మున్సిపల్ కమిషనర్ తో పాటు ఎవరికి లేదన్నారు.అతిక్రమించి ముందుకెళ్తే అందరినీ కోర్టుకు లాగుతామని చెప్పడంతో మున్సిపల్ సిబ్బంది వెనక్కి తగ్గి అక్కడినుంచి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా బోడం రాజశేఖర్ మాట్లాడుతూ మదనపల్లి పట్టణం పరిసరాలలో ప్రభుత్వ భూములుఅన్యాక్రాంతం అవుతున్నప్పటికీ పట్టించుకోని మున్సిపల్ అధికారులు,పట్టా భూమిని కొనుగోలు చేసి అందులో ప్రహరీ గోడను నిర్మించుకుంటే దానిని తొలగించాలని చూడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.బడా భూకబ్జాదారులను ఏమి చేయలేక సామాన్య ప్రజలపై మున్సిపల్ అధికారులు ప్రతాపం చూపడం,పిచ్చుకపై బ్రహ్మాస్త్రం వినియోగించినట్లు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.బాధితుడి కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.బీసీ నాయకులు పురం సహదేవ,చంద్రయ్య,రామ్మోహన,నాగేంద్ర,వెంకటేష్,మహేష్,సూరి,గంగోత్రి గంగాధర్, జన్మభూమి వీవర్స్ కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి బాధిత కుటుంబానికి మద్దతుగా నిలిచారు.

# రాజంపేటలో భారీ ఉద్యోగ మేళా

## 15 ప్రముఖ కంపెనీలతో నియామకాలు

కడప మే 16 (ప్రజా సీమ): వైఎస్సార్ కడప జిల్లా జిల్లా ఉపాధి కార్యాలయం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 17న భారీ ఉద్యోగ మేళా నిర్వహించను న్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎ. సురేష్ కుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు రాజంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న వర్తలూరు రోడ్డులో ఈ ఉ ద్యోగ మేళా జరగనుంది.ఈ జాబ్ మేళాలో 15 ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయని, పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులు హాజరుకావచ్చని పేర్కొ న్నారు. 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళా, పురుష అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.అభ్యర్థుల ప్రతిభ, అర్హతలను బట్టి నెలకు రూ.13 వేల నుంచి రూ.50 వేల వరకు జీతభత్యాలు కలిగిన ఉద్యోగాలు అందించనున్నట్లు తెలిపారు. ఉద్యోగ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లు, ఫోటోలు వెంట తీసుకురావాలని సూచించారు.ఆసక్తిగల నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అర్హతలకు అనుగుణమైన ప్రైవేట్ ఉద్యోగాలను పొందాలని జిల్లా ఉపాధి అధికారి ఎ. సురేష్ కుమార్ కోరారు.

# పెట్రోల్, డీజల్ ధరలు తగ్గించాలి

## - కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజల్ ధరలు వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ నేతలు డా.తులసిరెడ్డి, ధృవకుమార్ రెడ్డి లు డిమాండ్ చేశారు. శనివారం ధరల పెంపుపై మోటార్ వాహనాలకు త్రాళ్లతో లాగి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు మోటార్ బైక్, కార్లలో ప్రయాణించే పరిస్థితి లేదన్నారు. ఎద్దుల బండ్లు, సైకిల్ లపై ప్రయాణించే పరిస్థితి వచ్చిందన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో పెట్రోల్, డీజల్ ధరలు పెంచాల్సి వచ్చిందని కేంద్ర ప్రభుత్వం చెప్పడంలో సహితుకత లేదన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు తగ్గినప్పుడు దేశంలో పెట్రోల్, డీజల్ ధరలు తగ్గించడం లేదని, అక్కడ పెంచినప్పుడు మాత్రం ఇక్కడ పెంచుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థతకు, దోపిడీ విధానానికి ఇది మచ్చుతునక అన్నారు. అలాగే దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఏపిలోనే ధరలు ఎక్కువ ఉండడంపై శోచనీయమన్నారు. ఇంధనశాఖ మంత్రి, ప్రధాని రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వీటిపై వ్యాట్ శాతం తగ్గించాలని, అదనపు వ్యాట్ ని ఉప సంహరించు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, రవీంద్రారెడ్డి, వేమయ్య, బద్రీ తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం అరటిపండ్లకు జీఐ గుర్తింపు కొరకు దరఖాస్తు

## - మిట్స్ వర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి





కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఆధ్వర్యంలో అనంతపురము అరటిపండ్లకు భౌగోళిక సూచిక (జీఐ) ట్యాగ్ కోసం అధికారికంగా దరఖాస్తు సమర్పించబడినట్లు వైస్-ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీకి చెందిన మిట్స్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ (మిట్స్ - ఐ.పీ.ఎస్.సి) మద్దతుతో ఈ దరఖాస్తు సమర్పించబడిందని ఆయన అన్నారు.అనంతపురము అరటిపండు తన ప్రత్యేకతతో విశేష గుర్తింపు పొందిందని,పండ్ల సమాన పరిమాణం,ఆకర్షణీయమైన పసుపు రంగు,గట్టి గుజ్జు,తియ్యని రుచి,సువాసన మరియు ఎక్కువకాలం నిల్వ ఉండే లక్షణాలు ఈ ప్రాంతానికి ప్రత్యేకమైన వ్యవసాయ-వాతావరణ పరిస్థితులతో అనుసంధానమై ఉన్నాయని తెలిపారు.అనంతపురం జిల్లాలోని అరడు మరియు అర్ధ అరిడు ప్రాంతాలలో సాగయ్యే ఈ అరటి పంట రైతులకు ముఖ్య ఆదాయ వనరుగా మారి,ఉద్యాన వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోందన్నారు.ఈ దరఖాస్తు ద్వారా అనంతపురము అరటిపండ్లను అనంతపురం ప్రాంతానికి ప్రత్యేకంగా చెందిన విలక్షణ వ్యవసాయ ఉత్పత్తిగా అధికారిక గుర్తింపు పొందేలా కోరుతున్నామన్నారు.జీఐ రక్షణ ద్వారా ఉత్పత్తి పేరు దుర్వినియోగాన్ని నివారించడం,నిజమైన సాగుదారులకు మెరుగైన ధరలు లభించేలా చేయడం మరియు దేశీయ,అంతర్జాతీయ మార్కెట్లలో అనంతపురము బనానా విలువను పెంచడం సాధ్యమవుతుందని తెలిపారు.ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు దోహదపడిన అవని ఫారం ల్యాబ్ టెక్నాలజీస్ (ఆఫ్లాబట్) ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్,అనంతపూర్,మిట్స్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ (మిట్స్ - ఐ.పీ.ఎస్.సి) మరియు మిట్స్ ఆర్ అండ్ డి సెల్ వారి కృషిని మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి అభినందించారు.రైతు కేంద్రిత ఆవిష్కరణలు,సాంప్రదాయ వ్యవసాయ జ్ఞాన పరిరక్షణ మరియు ప్రాంతీయ ఉద్యాన ఉత్పత్తులకు మేధో సంపత్తి హక్కుల ద్వారా గుర్తింపు తీసుకురావడంలో మిట్స్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.వైస్-ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్, అడ్వైజర్ (ఆర్ అండ్ డి) డాక్టర్ తులసీరామ్ నాయుడు,అసోసియేట్ డీన్ (ఆర్ అండ్ డి) డాక్టర్ పి.శివయ్య పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం

## - రాజంపేట లో సమస్యల పరిష్కారము ప్రథమ ప్రాధాన్యత
## - తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు







రాజంపేట (ప్రజా సీమ) : ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.శనివారం నాడు రాజంపేట పట్టణం తొమ్మిదవ వార్డు నందు పర్యటిస్తూ వార్డులోని పలు వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ చమర్తి తెలుగుదేశం వీధి బాట కార్యక్రమాన్ని పార్టీ ముఖ్య నాయకులతో కలిసి జగన్ మోహన్ రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ,పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ వృద్ధులు,వికలాంగులు,వితంతువులకు ప్రభుత్వం నెలవారి ఆర్థిక భరోసానిస్తుందని,అదేవిధంగా ఇల్లు లేని అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు లేదా ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు. అంతకుముందు వార్డులో పర్యటిస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి సమస్యలను జగన్ మోహన్ రాజు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నేసుబ్బ నరసయ్య నాయుడు,మాజీ స్టేట్ డైరెక్టర్ గుల్జార్ భాష,మాజీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి డాక్టర్ సి సుధాకర్,పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు.కౌన్సిలర్ రాజేష్, జానీ భాష,పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షులు టి లక్ష్మీనారాయణ, ప్రముఖ డాక్టర్ నవీన్ కుమార్,మాజీ మండల అధ్యక్షులు బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు,మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు,మాజీ కౌన్సిలర్ మనుబోలు వెంకటేశ్వర్లు, యూనిట్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ,పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీం, సొసైటీ డైరెక్టర్లు పరుశురాం నాయుడు,బండారు రెడ్డి శేఖర్ గౌడ్, బూత్ కన్వీనర్లు జడ మధు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు జడ శివకుమార్, వార్డు అధ్యక్షులు నీలి చెంగారావు, బూత్ కన్వీనర్లు ఎద్దులపల్లి బాలాజీ నాయుడు, పీరు సాహెబ్, యువ నాయకులు హంటర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయండి

## - ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలి
## - మంగళగిరి సమావేశంలో డిసిఎం పవన్ కళ్యాణ్

వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:స్థానిక సమస్యలపై దృష్టి సారించి పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని జనసేన ఉద్యమి ఆత్మీయ సమావేశంలో డిప్యూటీ సిఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచించారు. శనివారం ఆ సమావేశాని నియోజకవర్గ సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్, నాగమల్లికార్జున హాజరయ్యారు. అనంతరం రవిశంకర్ మాట్లాడుతూ పార్టీ అధినేత సూచించిన ఆదేశాల దిశగా ముందుకెళ్తామని, జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.



# కడప విద్యుత్ భవన్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

## కడప జిల్లా విద్యుత్ శాఖ అధికారి సోమ శ్రీనివాసులు



కడప క్రైమ్ (ప్రజా సీమ):ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే "స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం"లో భాగంగా, ఈరోజు కడప విద్యుత్ భవన్లో "ప్లాస్టిక్ రహిత రాష్ట్రం" అనే విషయానికి అనుగుణంగా ప్రత్యేక శుభ్రత కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యుత్ శాఖ అధికారి సోమ శ్రీనివాసులు నాయకత్వం వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు కార్యక్రమాలు నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమం విద్యుత్ శాఖలో అమలు చేయబడింది.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా విద్యుత్ భవన్లోని కార్యాలయ ప్రాంగణాల్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను గుర్తించి తొలగించే చర్యలు చేపట్టారు. శ్రీ సోమ శ్రీనివాసులు గారు స్వయంగా కార్యక్రమాన్ని ప్రారంభించి, ఉద్యోగులతో కలిసి ప్లాస్టిక్‌ను తొలగించే పనిలో పాల్గొన్నారు. ఉద్యోగులంతా స్వచ్ఛందంగా పాల్గొని కార్యాలయాన్ని పూర్తిగా శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఎస్ ఈ ఉద్యోగులతో కలిసి "ప్లాస్టిక్ రహిత కార్యాలయాల నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేయించారు." పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఉద్యోగి బాధ్యతగా వ్యవహరించాలని, కార్యాలయాల్లో పరిశుభ్రతను నిరంతరం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ రహిత జీవనం కేవలం కార్యాలయాల్లోనే కాదు, ప్రతి ఇంటిలో, ప్రతి వీధిలో, ప్రతి ప్రజా ప్రదేశంలో పాటించాలి. పర్యావరణాన్ని కాపాడటం మనందరి బాధ్యత. ప్లాస్టిక్‌ను దూరం పెట్టడం ద్వారా ప్రకృతి రక్షణ మాత్రమే కాదు, మీ వ్యక్తిగత జీవితంలోనూ ఆరోగ్యకరమైన, శుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. పునర్వినియోగ పదార్థాల వినియోగాన్ని ప్రోత్సహించాలని, ప్లాస్టిక్ సంచులు వంటి హానికర పదార్థాల వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని ఉద్యోగులకు సూచించారు. జిల్లాలోని అన్ని విద్యుత్ కార్యాలయాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బాలుడికి తీవ్ర గాయాలు

## - మెరుగైన చికిత్స సేవలు కోసం కడప రిమ్స్ తరలింపు
## - ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు









సిద్ధవటం( ప్రజా సీమ) : రోడ్డు ప్రమాదంలో బాలుడికి బలమైన గాయాలు తగలడంతో స్థానికులు హటాహుటిన మెరుగైన వైద్య చికిత్సల కోసం 108 అంబులెన్స్ లో కడప రిమ్స్ తరలించారు మండలంలోని బాకరా పేట వద్ద శనివారం బద్వేల్ కు వెళుతున్న ఆర్టీసీ అద్దె బస్సు వెనుక టైర్ల క్రింద వినీత్ (10) అనే అబ్బాయి పడిపోవడంతో తన ఎడమ కాలు పూర్తిగా దెబ్బ తినింది స్థానికులు చెప్పిన కథనం మేరకు బెంగళూరు పట్టణం శ్రీరామ్ నగర్ గ్రామానికి చెందిన కామాక్షి తన బంధుమిత్రులతో కలిసి తిరుపతి సమీపాన ఉన్న నారాయణ వనం నుండి రైలులో ప్రయాణిస్తూ బాకరాపేట చేరుకున్నారని బ్రహ్మంగారిమఠం గ్రామానికి దైవదర్శనానికి వెళ్లేందుకు బస్సు కోసం వేచి ఉండగా బద్వేలు వైపు వెళ్తున్న ఆర్టీసీ అద్దె బస్సు ఏపీ39 ఖ+ 8131 తన తల్లి కామాక్షితో కలిసి బస్సు ఎక్కుతుండగా ఆర్టీసీ అద్దె బస్సు కండక్టర్ మస్తాన్ గమనించకుండా ఉండడంతో డ్రైవర్ మోహన్ కృష్ణ బస్సు కదిలించడంతో వెనుక టైర్ల కింద వినీత్ పడిపోవడంతో తన ఎడమ కాలు పూర్తిగా దెబ్బ తినడంతో తల్లి కామాక్షి సుహతప్పి పడిపోయిందని హటాహుటిన గాయపడ్డ బాలుడిని మెరుగైన చికిత్స సేవలు కోసం కడప రిమ్స్ వైద్యశాలకు అంబులెన్స్ లో తరలించామని స్థానికులు తెలిపారు జరిగిన సంఘటనపై మండల ఎస్సై హారిక ఆధ్వర్యంలో విచారిస్తున్నారు

# పారిశుధ్యం తొలగింపు ఎన్నడో ?

## -పట్టించుకోని అధికారులు - అంటూ వ్యాధులు తప్పవా? - గ్రామస్తులు ఆవేదన



సిద్ధవటం ప్రజా సీమ :పారిశుధ్యం తొలగింపు చేపట్టక దుర్వాసన మొదలైందని ఆ ప్రాంత నివాసులు ఆవేదన వ్యక్తం చేశారు మండలంలోని మాధవరం 1 గ్రామం లోని రోడ్ నెంబర్ 13 నందు పారిశుధ్యం గుట్టలు గుట్టలుగా పేరుకుపోయి దుర్వాసన మొదలైన కూడా ప్రజా సమస్యలు గాలికి వదిలేసారు అంటూ ఆ ప్రాంతవాసులు అధికారులపై మండిపడ్డారు ఇంటి పన్ను, నీటి పన్ను ముక్కు పిండి వసూలు చేసినప్పుడు ప్రజా సమస్యల కూడా పట్టించుకోవాలంటూ తెలిపారు ఇంటి పన్నులపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై అంతే ఉండాలని తెలిపారు పారిశుధ్యం, త్రాగునీటి సమస్య విద్యుత్ దీపాలు వంటి ప్రజా సమస్యలపై అధికారులు సమస్యలు పరిష్కారం చేయాలని తెలిపారు

PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగు దినపత్రిక
ఆదివారం 17-5-2026 

## శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ నందు బి.టెక్ విద్యార్థులకు ప్రత్యేక కోర్సులు

**- ఈనెల 18 నుండి ప్రత్యేక బ్యాచ్ లు ప్రారంభం**

**- సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సి.అజయ్ కుమార్ వెల్లడి**






మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం,సొసైటీ కాలనీలో గల శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ నందు సమ్మర్ ఇంటర్న్షిప్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సి.అజయ్ కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిగ్రీ,ఇంజనీరింగ్ విద్యార్థుల కొరకు ఈనెల 18 నుండి 20వ తేదీ వరకు ఉదయం 10 గంటలకు,సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక బ్యాచ్ లు ప్రారంభిస్తున్నావన్నారు.ఇందులో ముఖ్యంగా పైథాన్,జావా, ఎస్క్యూఎల్,సింం,ఎం.ఎల్,డి.ఎస్ వంటి కోర్సులలో శిక్షణ ఇవ్వబడుతుందన్నారు.ఈ కోర్సులు పూర్తి చేసిన వెంటనే విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎం.ఎస్ ఆఫీస్,ట్యాలీ ప్రైమ్,ఎడిసిఎ, పిజిడిసిఎ,సి,సింం,జావా,పైథాన్,ఎస్క్యూఎల్,ఎం.ఎల్/డి.ఎస్,అడ్వాన్స్ ఎక్సెల్,ఆఫీస్ ఆటోమేషన్,మాస్టర్ అకౌంటెంట్ యూజింగ్ ట్యాలీ (మ్యాట్) వంటి కోర్సులలో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉన్నత విద్యకు వెళ్లేందుకు ప్రస్తుతం కాస్త విరామం ఉంటుందని,ఈ విరామ సమయంలో కంప్యూటర్ కోర్సులు నేర్చుకుంటే భవిష్యత్తులో వారికి ఎంతో దోహదపడుతాయన్నారు.కంప్యూటర్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేస్తామన్నారు.మరిన్ని వివరాలకు 9959993974 అనే మొబైల్ నెంబర్ మరియు శ్రీ గుడ్విల్ కంప్యూటర్స్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు.కావున ఈ అవకాశాన్ని మదనపల్లె పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులరైజ్ చేయాలి

**- ఏపీఎండీసీ సంస్థను కాపాడుకోవాలి**

**- నాగ సుబ్బారెడ్డి ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**




రైల్వే కోడూరు (ప్రజా సీమ) తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం మంగంపేట ఏపీఎండిసి కార్మిక సమస్యలపై చీఫ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోపీనాథ్ తో చర్చించి వినతి పత్రం అందజేసిన ఏఐటీయూసీ నాయకులు. ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి కే రాధాకృష్ణ లు కార్యక్రమం లో హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఏపీఎండీసీ నందు పనిచేయు కార్మికుల భద్రతే లక్ష్యంగా పనిచేస్తామని సంస్థ అభివృద్ధి కొరకు పాటుపడతామని తెలియజేశారు. ఏపీఎండిసి నందు పని చేస్తున్న కార్మిక సమస్యలపై అయన మాట్లాడుతూ ఏపీఎండిసి అభివృద్ధి కొరకు ఇళ్లు భూములను ఇచ్చి గడిచిన 18 సంవత్సరాల కాలంగా ఔట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని సెంట్రల్ ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డు ప్రకారం మంగంపేట ట్రైనీలను రెగ్యులరైజ్ చేయాలి అది జరగటం లేదని అలాగే రెగ్యులర్ కార్మికులకు గత మూడు సంవత్సరాలుగా ప్రమోషన్లు ఇవ్వలేదని వారందరికీ ప్రమోషన్లు కల్పించాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ట్రైనీ లు చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సి అండ్ డి గ్రేడ్ బైరైటీస్ ఏ గ్రేట్ గా మార్చే బెనిఫికెషన్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్న హామీని వెంటనే అమలు పరచాలి అలాగే ఔట్సోర్సింగ్ ట్రైనీలు చనిపోతే వారి కుటుంబాలకు డెత్ ఇన్సూరెన్స్ 10 లక్షల రూపాయలు వెంటనే ఇవ్వాలన్నారు బల్క్ టెండర్ పేరిట 1680 రూపాయలు ఉన్నటువంటి సి అండ్ డి ఖనిజాన్ని 1180 రూపాయలకు తగ్గించి ఇవ్వడం ద్వారా సంస్థకు భారీ నష్టం జరుగుతుందని . తగ్గించినటువంటి రేటుని పెంచితే ఏపీఎండీసీకి ఇంకా ఆదాయం చేకూరుతుందని తెలిపారు. మైన్ నందు బ్యాక్ ఫిల్లింగ్ చేస్తూ క్యూబిక్ మీటర్ ఓర్ బర్డన్ కు పాత రేటునే ఇస్తున్నారన్నారు . అలాకాకుండా మైన్ బ్యాక్ ఫిల్లింగ్ లొ అక్కడే లోడ్ చేస్తూ దగ్గరలోనే అన్లోడింగ్ చేస్తున్నారు కాబట్టి దూరాన్ని బట్టి రేటు నిర్ణయించడం ద్వారా సంస్థకు ఆదాయం పెరుగుతుందదని తెలియజేశారు . కార్మికుల మధ్య ఉన్నటువంటి రకరకాల అపోహలు మరియు సమస్యల పైన యాజమాన్యం కార్మిక సంఘాలతో చర్చించి పరిష్కారం అయ్యే విధంగా చేయాలని ఏపీఎండిసి యాజమాన్యాన్ని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఐటియుసి నాయకులు రాధాకృష్ణ గంగాధర్ ఏపీఎండిసి యూనియన్ ప్రధాన కార్యదర్శి పోకూరు మురళి,దినేష్ కృష్ణ చైతన్య మణికంఠ భాను ప్రకాష్ వినోద్ రసూల్ కిషోర్ రామచంద్రయ్య మణికంఠ వాసు విజయ కృష్ణ సాయి మరియు ఏరియా కార్యదర్శి చిన్నయ్య నాయకులు పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ పెంచిన ధరను వెంటనే ఉపసహరించుకోవాలి !సిఐటియు !!



రైల్వే కోడూరు (ప్రజాసీమ )తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ,హొ చిట్వేల్ మండలం లో ఆటో అండ్ ట్రాలీ వర్కర్స్ యూనియన్, సిఐటియుహొ అనుబంధం, సమావేశం, మల్లీ అధ్యక్షతన జరిగినది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు రాష్ట్రహొ కౌన్సిల్ నాయకులు సిహెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, గతంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనేకసార్లు, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు, పెంచారని తెలిపారు. పెట్రోల్ డీజిల్ పెంచమని చెప్పి ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరిగేటప్పుడు కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రులు, కూడా ఏ ధరను పెంచమని చెప్పి ప్రజలు మభ్యపెట్టి, ఎన్నికలు అయిపోగానే, నేడు మూడు రూపాయలు పెట్రోల్ డీజిల్ పైన పెంచాలని, దీనితో అన్ని రకాల వస్తువుల ధరలు పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికే ప్రజలు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోయి అమెరికా ఇరాన్ యుద్ధం వల్ల వ్యాపారాలు అన్ని రకాల సమస్యలతో ప్రజలు అల్లాడుతుంటే ఈరోజు ఉన్నపలంగా మరల డీజిల్ పెట్రోల్ పెంచడంహొ దారుణమన్నారు.కేంద్ర ప్రభుత్వమే ఈ భారాన్ని భరించాలని డిమాండ్ చేశారు. జీఎస్టీ ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అత్యధికంగా మన రాష్ట్రంలోనే పెట్రోల్ డీజిల్ రేట్లుహొ ఉన్నాయని తెలిపారు. తక్షణంహొ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోహొ కెయుపిఎస్ జిల్లా నాయకులు, ఓబిలి పెంచలయ్య, నాని, సిద్దు, మనోహర్, భాష, చిన్నా, సాధక్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**- డిఎస్పీ మురళి నాయక్ - జూద స్థావరంపై పోలిసులు దాడులు**

**- 8 మంది అరెస్ట్, రూ.2.75 లక్షలు స్వాధీనం**




వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పులివెందుల డిఎస్పీ మురళి నాయక్ హెచ్చరించారు. శనివారం మండలంలోని బక్కన్నగారిపల్లి గ్రామ సమీపంలో జూదం ఆడుతున్న స్థావరంపై పోలిసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 8 మంది అరెస్ట్ కాగా.. వీరి వద్ద నుంచి రూ. 2.75 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. దాడులు నిర్వహించిన సీఐ టి.నరసింహులు, ఎస్సైలు తయ్యర్ హుస్సైన్, తిరుపాల్ నాయక్ లను డిఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చిన గంజాం మండలం ను మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ. ఏ.ఎస్**







చిన గంజాం, మే 16 : చిన గంజాం మండల పరిధిలో ఉన్న బీచ్ లను మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం జిల్లాలో స్వచ్ఛంద్ర - స్వర్ణంద్ర కార్యక్రమంలో బాగంగా శనివారం చిన గంజాం మండలం, గొనసపూడి గ్రామం నందు నిర్వహించిన స్వచ్ఛంద్ర - స్వర్ణంద్ర కార్యక్రమంలో పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన గంజాం మండల పరిధిలో ఉన్న బీచ్ లను మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. చిన్నగంజాం మండల పరిధిలో ఉన్న బీచ్లను మరడవులను బ్యాక్ వాటర్ ప్రాంతాలను సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు, స్థానిక యువతలో కలిసి పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. సూర్యలంక, చీరాల బీచ్ తో పాటుగా చిన్నగంజాం మండలంలో పరిధిలో ఉన్న బీచ్ ల కూడా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 900 కి మీ సముద్రం తీరా ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ముఖ్య ఉద్దేశమన్నారు.మత్స్య కారులు చేపల వేటతో వారి జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు.ఈ ప్రాంతంలో ఉన్న మోటుపల్లి నందు ఉన్న పురాతన మైన ఆలయం,మరియు మాడ అడవుల ప్రాంతాలలో ప్రవేటు సంస్థల ద్వారా బోటింగ్ ఏర్పాటు చేయడం కోసం ఈ ప్రాంతాలకు యన్ హెచ్ రోడ్డు నుండి 2 లేదా మూడు రోడ్లు అనుసందానం చేస్తే అటు తమిళనాడు, నెల్లూరు ప్రాంతాల నుండి బీచ్లకు ఎక్కువ మంది పర్యాటకుల రావడం జరుగుతుందన్నారు.ఈ మండల పరిధిలోని పర్యాటక రంగాన్ని ఒక మంచి సంపదగా సృష్టించుకోవడం జరుగుతుందన్నారు.స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గారితో కూడా ఈ అంశానికి సంబంధించి మాట్లాడడం జరిగిందని ఆయన కూడా అంగీకరించి మీరు వెళ్లి పరిశీలించాలని చెప్పడం జరిగిందని తెలిపారు. జూన్ 1 నుండి పూర్తిగా బీచ్ ల నందు ప్లాస్టిక్ నిషేధించడం జరుగుతుందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు క్లాత్ బ్యాగ్ లు తయ్యారు చేసుకొని అమ్ముకోవడం తో ఆదాయం వస్తోందని తెలిపారు, స్వయం సహాయక సంఘాల మహిళల కు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాలు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం సంపాదించే విధంగా మీ గ్రామంలోని ఉన్న వాడిన పాత చీరలను కొనుగోలు చేసి వాటితో క్లాత్ బ్యాగ్ తయారు చేసుకోవడం వల్ల వారం చివర్లో బీచ్ లకు సుమారు 10 వేల నుండి 15 వేల మంది పర్యాటకులు రావడం జరుగుతుందని అందులో వేయి మంది ఈ క్లాత్ బ్యాగులు కొనుగోలు చేయడం వల్ల మంచి ఆదాయం వస్తుందన్నారు. ఈరోజు ఈరోజు ఈ గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ గ్రామంలో సౌర విద్యుత్తు ఏర్పాటు చేసుకోవడం గ్రామాన్ని ప్రసాదం పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పి 4 భాగంగా గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా ఏర్పాటు చేసుకున్న ప్రజాప్రతినిధులకు గ్రామస్తులకు మార్గదర్శకులు ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలియజేస్తున్నారు. అంతకుముందు స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జలధార -జలహారతి కార్యక్రమంలో గొనసపూడి గ్రామంలోని మంచినీటి చెరువు గట్టుపై జిల్లా కలెక్టర్ కొబ్బరి ముక్కలను నాటడం జరిగింది.అనంతరం స్వచ్ఛందర స్వర్ణాంధ్ర జలధార జలహారతికి సంబంధించి గుణసపూడి గ్రామంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి ర్యాలీని ప్రారంభించి మానవహారం నిర్వహించి పరిసరాలు పరిశుభ్రత పై అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అద్వర్యం జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛంద్ర స్వర్ణంద్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశం నందు డిఆర్డిఏ శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి డ్వాక్రా మహిళల తయారుచేసిన ఊరగాయ పచ్చలను జిల్లా కలెక్టర్ కొనుగోలు చేసి డ్వాక్రా సంఘాల మహిళలను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు బ్యాంకు లింక్ ద్వారా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి, ఎస్ డి సి, మరియు చీరాల ఇంచార్జి ఆర్ డి ఓ.లవన్న,డ్వామా, డిఆర్డీఏ,మెప్మా పి డి లు విజయలక్ష్మి, బి.సింగయ్య, ఆనంద్ పల్, డి పి ఓ.యల్.ప్రభాకర్ రావు, పాల్గొన్నారు.

# సినిమా న్యూస్



## పెద్ది ట్రైలర్ చూసి ఉత్సాహం ఆపుకోలేకపోయిన చిరూ.. బుచ్చిబాబుకు సారీ!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం పెద్దిపై అంచనాలు రోజురోజుకీ ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇప్పటికే పోస్టర్లు, గ్లింప్స్, మేకింగ్ అప్డేట్స్‌తో ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచిన ఈ సినిమా ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. దానికి కారణం మెగాస్టార్ చిరంజీవి చేసిన తాజా కామెంట్స్. సాధారణంగా తనకు నచ్చిన విషయాలను అభిమానులతో పంచుకోవడంలో ముందుండే చిరంజీవి, ఈసారి పెద్ది ట్రైలర్ చూసిన వెంటనే తన ఉత్సాహాన్ని అదుపులో పెట్టుకోలేక కొన్ని కీలక విషయాలను బయటపెట్టేశారు. దీంతో చజప్ట్రఅతీబూమ్ఝఎం మరోసారి ట్రెండింగ్‌లోకి వచ్చింది. పెద్ది ట్రైలర్‌పై చిరంజీవి ఇచ్చిన రియాక్షన్ చూస్తుంటే, పెద్ది కేవలం ఓ కమర్షియల్ సినిమా కాదనిజ.. ఎమోషన్స్, ఎలివేషన్స్, ఇంటెన్స్ డ్రామాతో కూడిన ఒక పవర్‌ఫుల్ మూవీ ఎక్స్‌పీరియెన్స్‌గా ఉండబోతుందనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. చిరంజీవి సోషల్ మీడియాలో షేర్ చేసిన పోస్ట్ ఇప్పుడు అభిమానుల్లో భారీ హైప్‌ను క్రియేట్ చేస్తోంది. ట్రైలర్‌ను ప్రత్యేకంగా చూసిన తర్వాత డైరెక్టర్ బుచ్చిబాబుకు సరదాగా క్షమాపణలు చెబుతూ, ఎక్సైట్మెంట్ ఆపుకోలేకపోయాను అని చెప్పడం అభిమానులను మరింత ఆకట్టుకుంది. ట్రైలర్ లో ఎమోషన్, ఎలివేషన్, మ్యాడ్‌నెస్.. అన్నీ నెక్స్ట్ లెవెల్‌లో ఉన్నాయని చిరూ చెప్పిన మాటలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అంతేకాదు, ట్రైలర్‌లోని ఓ డైలాగ్‌ను కూడా చిరంజీవి లీక్ చేయడం సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. "మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు... నేను పోరాడాను సారు..." అనే ట్రైలర్ లోని డైలాగ్ ను చిరూ లీక్ చేయగా, ఆ డైలాగ్ ఇప్పటికే మెగా ఫ్యాన్స్ కు గూస్‌బంప్స్‌ను ఇస్తోంది. ఈ ఒక్క లైన్‌తోనే సినిమాలో హీరో పాత్ర ఎంత ఎమోషనల్ మరియు ఇంటెన్స్‌గా ఉండబోతోందో అర్థమవుతోందని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. రామ్ చరణ్ పెర్ఫార్మెన్స్, బుచ్చిబాబు విజన్, ఏఆర్ రెహమాన్ సంగీతం కలిసి ట్రైలర్‌ను ప్యూర్ సినిమా మ్యాజిక్ స్థాయికి తీసుకెళ్లాయని చిరంజీవి ప్రశంసించడం అందరికీ ఆసక్తిని కలిగిస్తోంది. చిరంజీవి రియాక్షన్ తర్వాత ఇప్పుడు ట్రైలర్ లాంచ్‌పై మరింత ఉత్కంఠ నెలకొంది. మే 18న ముంబైలో గ్రాండ్‌గా ట్రైలర్ రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. రిలీజ్ కు ముందే ట్రైలర్‌కు ఇంత భారీ హైప్ రావడం, సినిమా స్థాయిని మరింత పెంచుతోంది.

## సింపుల్ లుక్‌లో సమ్మర్ వైబ్స్



టాలీవుడ్ మరియు కోలీవుడ్‌లో ఒకప్పుడు 'దేశముదురు' సినిమాతో కుర్రకారు గుండెల్లో పాగా వేసిన ముద్దుగుమ్మ హన్సిక మోత్వాని. ఎప్పుడూ ట్రెండీ లుక్స్‌తో మెరిసిపోయే ఈ దేశీ బ్యూటీ, తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన క్యాజువల్ స్ట్రీట్‌వేర్ ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. అటు గ్లామర్ ఫోటోషూట్‌లతో పాటు, ఈ ఏడాది వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న హన్సిక లేటెస్ట్ ఫ్యాషన్ మ్యాజిక్ గురించి చూద్దాం.. హన్సిక మోత్వాని తన లేటెస్ట్ ఫోటో సిరీస్‌తో సోషల్ మీడియాలో సరికొత్త ఫ్యాషన్ లైసెన్స్ నేర్పిస్తుంది. ఈ ఫోటోల్లో ఆమె చాలా స్టైలిష్‌గా,అంతే సింపుల్‌గా కనిపించింది. వైట్ కలర్ క్రాప్డ్ బటన్-అప్ షర్టుకు జతగా,డార్క్ గ్రే కలర్ హై-వేస్టెడ్ ప్లీటెడ్ ట్రౌజర్స్ అంటే లూజ్ ప్యాంట్ వేసుకుంది. ఈ మోడరన్ క్యాజువల్ స్ట్రీట్‌వేర్ లుక్ హన్సికకు పర్ఫెక్ట్‌గా సెట్ అయిందని ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. ఈ అవుట్‌ఫిట్‌లో వైట్ షర్ట్ పొడవాటి చేతులతో, కాటన్ పాప్లిన్ ఫ్యాబ్రిక్‌తో క్లాస్ లుక్ ఇస్తుంటే.. దానికి మ్యాచ్ చేసిన డ్రాస్ట్రింగ్ స్టైల్ ప్యాంట్ చాలా కంఫర్టబుల్ వైబ్‌ను ఇస్తోంది. ఇక ఎలాంటి హెవీ మేకప్ లేకుండా, సింపుల్ హెయిర్ స్టైల్‌తో హన్సిక ఇచ్చిన పోజులు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఇక గ్లామర్ డ్రెస్‌లనే కాదు, ఇలాంటి నార్మల్ లుక్స్‌ను కూడా తను ఎంత గ్రేస్‌ఫుల్‌గా క్యారీ చేయగలదో హన్సిక మరోసారి నిరూపించింది. టాలీవుడ్‌లో జూనియర్ ఎన్టీఆర్ సరసన కంత్రి, రామ్ పక్కన మస్కా వంటి సూపర్ హిట్ సినిమాలతో హన్సిక స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఆ తర్వాత తమిళ్‌లో వేలాయుధం, సింగం 2, అరణ్మనై వంటి భారీ కమర్షియల్ సక్సెస్‌లతో కోలీవుడ్‌లోనూ టాప్ లీగ్‌లోకి దూసుకెళ్లింది. ఇక తన క్యూట్ లుక్స్, అద్భుతమైన డాన్స్ స్కిల్స్‌తో సౌత్ ఇండియాలోనే మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. గతంలో వచ్చిన 105 మినిట్స్, గార్డియన్ వంటి చిత్రాలతో అలరించిన హన్సిక, ఆ తరువాత వరుస క్రేజీ ప్రాజెక్టులతో సౌత్ ఇండస్ట్రీలోనే అత్యంత బిజీ నటిగా మారిపోయింది. ఇక అప్పట్లో వచ్చిన గాంధారి అనే సినిమాతో ప్రేక్షకులను భయపెట్టింది. ఇక సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా సోషల్ మీడియా ద్వారా అభిమానులకు ఎప్పుడూ టచ్‌లోనే ఉంటోంది. సినిమాల్లో విభిన్నమైన పాత్రలు చేస్తూనే, బయట తన ఫ్యాషన్ సెన్స్‌తో ట్రెండ్ సెట్ చేయడం హన్సికకు వెన్నతో పెట్టిన విద్య. తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఈ వైట్ అండ్ గ్రే స్ట్రీట్‌వేర్ లుక్ సోషల్ మీడియాలో ఫ్యాషన్ ప్రియులకు కొత్త ఇన్‌స్పిరేషన్ ఇస్తోంది. ఇక అటు వెండితెరపై తన గ్లామర్, యాక్టింగ్ జోరును చూపిస్తూ, ఇటు నెట్టింట సరికొత్త లుక్స్‌తో హల్‌చల్ చేస్తున్న హన్సిక మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుందాం..

## సిద్ధార్థ్‌తో ప్రయాణం పై ఆసక్తికర విషయాలు!

క్యూట్ కపుల్‌గా అదితి రావు హైదరి- సిద్ధార్థ్‌ల బంధం గురించి ప్రేక్షకుల్లో ఎప్పుడూ ప్రత్యేకమైన ఆసక్తి కనిపిస్తుంది. ఈ జంట వ్యక్తిగత జీవితాన్ని ఎంతో హుందాగా, సాదాసీదాగా గడపడానికే ఇష్టపడతారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అదితి, సిద్ధార్థ్‌తో తనకున్న అనుబంధం, ప్రేమ , జీవిత భాగస్వామ్యం గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఒకరినొకరు అర్థం చేసుకోవడంలోనే నిజమైన బంధం దాగి ఉందంటూ ఎంతో పరిణతితో మాట్లాడారు. ప్రేమ అనేది ఒకరినొకరు ఇష్టపడటమే కాదు. ఎదుటి వ్యక్తి వ్యక్తిత్వాన్ని..వారి ఆలోచనలను గౌరవించడం. సిద్ధార్థ్‌తో తనకున్న బంధం భార్యాభర్తల బంధం మాత్రమే కాదని అంతకంటే మిన్నగా మంచి స్నేహం , సమతుల్యమైన భాగస్వామ్యం ఉందని పేర్కొన్నారు. తామిద్దరం ఒకే వృత్తిలో ఉన్నా? వ్యక్తిగత జీవితంలోకి వచ్చేసరికి సాధారణ వ్యక్తుల్లాగే సమయాన్ని గడపడానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. సిద్ధార్థ్ వ్యక్తిత్వం గురించి కొన్ని విషయాలు పంచుకున్నారు. సిద్దార్ధ్ ఎంతో స్పష్టమైన ఆలోచనలు గల వ్యక్తి. జీవితంలోని ప్రతి విషయాన్ని ఎంతో లోతుగా విశ్లేషిస్తాడు. కష్ట సుఖాల్లో ఒకరికొకరు వెన్నుదన్నుగా నిలబడుతుంటాం. ఇలా మెలగడం అన్నది ఆరోగ్యకరమైన బంధానికి పునాది గా చెప్పొచ్చు. తమ ప్రయాణంలో ఒకరి విజయాలను మరొకరు సెలబ్రేట్ చేసుకోవడమే కాకుండా కెరీర్ పరంగా వచ్చే ఒడిదుడుకులను కూడా ఇద్దరం కలిసి ఎదుర్కొంటామని విశ్వాసాన్ని వ్యక్తం చేసారు. వృత్తిపరమైన జీవితం- వ్యక్తిగత జీవితాన్ని సమన్వయం చేసుకోవడం గురించి అదితి తనదైన శైలిలో స్పందించారు. నటీనటులుగా నిరంతరం షూటింగులు, ప్రయాణాలతో బిజీగా ఉన్నా? ఒకరి కోసం ఒకరు సమయాన్ని కేటాయించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. చిన్న చిన్న విషయాల్లో ఆనందాన్ని వెతుక్కోవడం, ఇద్దరం కలిసి మాట్లాడుకోవడం బంధాన్ని మరింత దృఢంగా మార్చిందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఇద్దరు ఎవరి ప్రాజెక్టులతో వారు బిజీగా ఉన్నా? సోషల్ మీడియాలో పరస్పరం మద్దతు ఇచ్చుకుంటూ అభిమానులను అలరిస్తున్నారు. గ్లామర్ ప్రపంచంలో ఉంటూ ఎక్కడా అతి ప్రదర్శన లేకుండా వ్యక్తిగత విషయాలను గోప్యంగా ఉంచుకుంటూనే హుందాగా వ్యవహరించడం ఈ జంట ప్రత్యేకత. అదితి పంచుకున్న ఈ విషయాలు ఆదర్శవంతమైన బంధానికి నిదర్శనంగా నిలుస్తున్నాయంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అదితి రావు హైదరి మాటలను బట్టి చూస్తే.. విజయవంతమైన జీవిత భాగస్వామ్యానికి పరస్పర గౌరవం, నమ్మకం ఎంత అవసరమో అర్థమవుతుంది. సినిమా ఇండస్ట్రీలో ఎన్నో బంధాలు త్వరగా బీటలు వారుతోన్న తరుణంలో సిద్ధార్థ్-అదితిల అనుబంధం ఎంతోమందికి మంచి స్ఫూర్తిని ఇస్తుంది. జీవితాంతం ఒకరికొకరు తోడుగా ఉంటూ కెరీర్‌లోనూ వ్యక్తిగత జీవితంలోనూ జంట ఇలాగే మున్ముందుకూ సాగాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.



## ఇటలీలో సూపర్ స్టార్ సోయగాలు..



సౌత్ లేడీ సూపర్ స్టార్ గా గుర్తింపు తెచ్చుకున్న నయనతార నిత్యం సినిమా షూటింగ్ లతో అటు కుటుంబ బాధ్యతలతో తలమునకలవుతున్న విషయం తెలిసిందే.అయితే వీటన్నింటికి కాస్త గ్యాప్ ఇస్తూ సమ్మర్ వెకేషన్ లో భాగంగా ఇటలీకి వెళ్ళింది ఈ ముద్దుగుమ్మ. ఫ్యామిలీతో కలిసి ఒక రిసార్ట్ కు వెళ్ళిన ఈమె అక్కడి అందాలను చూసి మంత్ర ముగ్ధురాలయింది. ఇక అందులో భాగంగానే అక్కడి సౌందర్యాలను అభిమానులతో పంచుకుంటూ తాను కూడా గ్లామర్ లుక్కులో కనిపించి అభిమానులను ఆకట్టుకుంది. అసలు విషయంలోకి వెళ్తే .. సమ్మర్ వెకేషన్ లో భాగంగా ఇటలీ వెళ్లిన నయనతార..బ్లాక్ పోల్కా డాట్ కలిగిన వైట్ ఆఫ్వాన్ ఏ - లైన్ మ్యాక్సీ డ్రెస్ ధరించి తన అందాలతో ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. జుట్టును ముడి వేసి లావెండర్ కలర్ పువ్వుల దగ్గర వాటి వాసనను ఆస్వాదిస్తూ చాలా క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో అందరి దృష్టిని ఆకట్టుకుంది నయనతార. ఇక తాజాగా ఇటలీ వెళ్లిన ఈమె అక్కడ చిల్ అవుతూ షేర్ చేసిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఇక నయనతార విషయానికొస్తే.. ఇండస్ట్రీకి వచ్చి దాదాపు రెండు దశాబ్దాలకు పైగానే అవుతున్నా వరుస విజయాలను సొంతం చేసుకుంటూ మరింత బిజీగా మారిపోయింది. సెకండ్ ఇన్నింగ్స్ లో కూడా హీరోయిన్గా అవకాశాలు అందుకుంటూ బిజీగా మారుతూ.. తన సినిమాలతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఇకపోతే ఈ ఏడాది మెగాస్టార్ చిరంజీవి సరసన మన శంకర్ వరప్రసాద్ గారు సినిమాలో హీరోయిన్గా నటించి తన అద్భుతమైన పర్ఫామెన్స్ తో మరొకసారి అందరి దృష్టిని ఆకట్టుకుంది నయనతార. ఇక ప్రస్తుతం గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో యష్ హీరోగా నటిస్తున్న టాక్సిక్ సినిమాలో నయనతార నటిస్తోంది. హీరో యష్ కి సోదరి పాత్ర పోషిస్తుంది ఈ ముద్దుగుమ్మ. పాన్ ఇండియా చిత్రంగా రాబోతున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఇక అలాగే వేణు ఉదయకుమార్ దర్శకత్వం వహించిన రాజకీయ థ్రిల్లర్ మూవీ పేట్రియాట్ లో కూడా నటించింది. ఇందులో మమ్ముట్టి, మోహన్ లాల్ ఇద్దరు ప్రధాన పాత్రలు పోషించారు.. ఇక ఈ చిత్రంతో పాటు 2020లో మంచి విజయం అందుకున్న భక్తి రస ఫాంటసీ కామెడీ మూవీ మూకుత్తి అమ్మన్ సినిమాకి సీక్వెల్ గా మూకుత్తి అమ్మన్ 2లో కూడా నటిస్తోంది. ఈ చిత్రానికి సుందర్ . సి దర్శకత్వం వహిస్తున్నారు.

# ఆరోగ్యం



## రోడ్డు పక్కన కనబడే ఈ పువ్వు సాధారణమైనది కాదు..బీపీ, షుగర్,క్యాన్సర్,గుండె జబ్బులకి చెక్ పెట్టే సంజీవని!

సాధారణంగా పల్లెటూర్లలో రోడ్ల పక్కన కూడా బిళ్ళ గన్నేరు పువ్వులు కనబడుతుంటాయి. పెరట్లో, గుడి ప్రాంగణంలో, దారి పక్కన ఇలా ఎక్కడ చూసినా తన నిరాడంబరమైన అందంతో మనల్ని పలకరించే మొక్క బిళ్ళ గన్నేరు. తెలుపు, గులాబీ రంగుల్లో ఏడాది పొడవునా విరబూసి కంటికింపుగా కనిపించే ఈ పువ్వులను సాధారణంగా అలంకారానికి మాత్రమే ఉపయోగిస్తుంటాం. అయితే ఈ చిన్న పువ్వులో దాగి ఉన్న ఆరోగ్య రహస్యాలు తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఆయుర్వేదంలో దీనిని సతత హరిత అని పిలుస్తారు, అంటే ఎల్లప్పుడూ పచ్చగా ఉండేదని అర్థం. పేరుకు తగ్గట్టే ఇది మన ఆరోగ్యానికి నిత్యం మేలు చేసే ఒక సంజీవని. మధుమేహానికి దివ్యౌషధం మారుతున్న లైఫ్ స్టైయిల్ వల్ల ప్రస్తుతం చాలామంది షుగర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలిసిందే. మనదేశాన్ని వరల్డ్ డయాబెటిస్ క్యాపిటల్ గా కూడా పిలుస్తారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మధుమేహ రోగులుయ మన దేశంలో ఉన్నారు. బిళ్ళ గన్నేరు పువ్వులు షుగర్ వ్యాధిగ్రస్తులకు ఒక వరం లాంటివి. ఇందులో ఉండే విన్‌బ్లాస్టిన్, విన్‌క్రిస్టిన్ వంటి ప్రత్యేక ఆల్కలాయిడ్లు, క్లోమ గ్రంథిని ఉత్తేజపరిచి ఇన్సులిన్ ఉత్పత్తిని మెరుగుపరుస్తాయి. ప్రతిరోజూ ఉదయాన్నే నాలుగైదు తాజా పువ్వులను నమలడం లేదా వాటి రసాన్ని తాగడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ కంట్రోల్ లో ఉంటాయి. క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటుంది బిళ్ళ గన్నేరు మొక్కలో క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉన్నాయని అనేక పరిశోధనల్లో తేలింది. ఇందులోని కొన్ని ప్రత్యేక సమ్మేళనాలు ప్రమాదకరమైన క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. అయితే ఇది క్యాన్సర్ కు పూర్తి నివారణ అని భావించకూడదు.. కేవలం నివారణ చర్యగా, డాక్టర్ సలహాతో మాత్రమే దీనిని పరిగణించాలి. రక్తపోటును నియంత్రిస్తుంది హై బీపీ సమస్యతో బాధపడేవారికి బిళ్ళ గన్నేరు పువ్వుల కషాయం ఎంతో మేలు చేస్తుంది. ఇది రక్తనాళాలకు విశ్రాంతినిచ్చి, రక్త ప్రసరణను సులభతరం చేస్తుంది. దీంతో గుండెపై భారం తగ్గి, గుండె జబ్బుల ముప్పును దూరం చేస్తుంది. చర్మ సౌందర్యానికి, గాయాలకు సంరక్షణ దీని ఆకులు, పువ్వులలో యాంటీ ఇన్ ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఈ ఆకుల పేస్ట్ ను గాయాలు, పుండ్లు, దురద, తామర, మొటిమల వంటి చర్మ సమస్యలపై రాయడం వల్ల ఇన్‌ఫెక్షన్లు తగ్గి, అవి త్వరగా మానుతాయి. జీర్ణవ్యవస్థను పటిష్టం చేస్తుంది అజీర్తి, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుంటే.. బిళ్ళ గన్నేరు పువ్వులతో చేసిన కషాయం తాగితే మంచి ఫలితం ఉంటుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపించి, జీర్ణశక్తిని పెంచుతుంది. మానసిక ప్రశాంతతకు తోడ్పడుతుంది ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యలకు దీని సువాసన చక్కని పరిష్కారం చూపుతుంది. దీని పువ్వుల నుండి తీసిన నూనెను అరోమాథెరపీలో వాడతారు. దీని వాసన మనసును ప్రశాంతపరిచి హాయిగా నిద్ర పట్టేలా చేస్తుంది.

ఎలా ఉపయోగించాలి? కషాయం: నాలుగైదు పువ్వులు, కొన్ని ఆకులను నీటిలో వేసి మరిగించి వడగట్టి తాగవచ్చు. పేస్ట్: ఆకులు, పువ్వులను మెత్తగా నూరి చర్మంపై ప్రభావిత ప్రాంతంలో పూయాలి. రసం: తాజా పువ్వుల రసాన్ని తీసి కొద్దిగా తేనెతో కలిపి తీసుకోవచ్చు. ఈ జాగ్రత్తలు తప్పనిసరి గర్భిణులు, పాలిచ్చే తల్లులు దీనికి దూరంగా ఉండాలి. మోతాదుకు మించి వాడితే వాంతులు, తలతిప్పడం వంటి సమస్యలు రావచ్చు. ఏ ఆరోగ్య సమస్యకైనా సొంత వైద్యం ప్రమాదకరం. ఆయుర్వేద నిపుణులు లేదా డాక్టర్ల సలహా తీసుకున్నాక దీనిని వాడాలి.

## పొడిపొడిగా,టేస్టీగా రాగి సేమియా పులావ్..

తెలుగు వంటలు



రాగులు లేదా రాగి పిండి ఉపయోగించి చేసే ఏ వంటకమైనా ఆరోగ్యానికి బోలెడు మేలు చేస్తుంది.రాగి అనేది ప్రాచీన కాలం నుండి భారతదేశంలో పండిస్తున్న ఒక ధాన్యం. దీనిని 'సూపర్ ఫుడ్' అని కూడా పిలుస్తారు. ఎందుకంటే ఇందులో ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అయితే మీరు ఇప్పటిదాకా అనేక రకాల పులావ్ లు తిని ఉంటారు కానీ రాగి పులావ్ ఎప్పుడైనా తిన్నారా?రాగి సేమియా పులావ్ అనేది రుచికరమైన,ఆరోగ్యకరమైన వంటకం. ఇది సంప్రదాయ వంటకాలకు ఒక కొత్త రుచిని జోడిస్తుంది. దీనిని ఉదయం అల్పాహారంగా, మధ్యాహ్న భోజనంగా లేదా రాత్రి తేలికపాటి ఆహారంగా తీసుకోవచ్చు. ఈ పులావ్ పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ నచ్చేలా ఉంటుంది. రాగి పులావ్ ని మీ ఇంట్లోనే ఈజీగా ఎలా తయారుచేపుకోవాలో ఇక్కడ చూడండి. రాగి సేమియా పులావ్ తయారీకి కావాల్సిన పదార్థాలు -రాగి సేమియా: 1 కప్పు (200 గ్రాములు) -నీరు: 2 కప్పులు -నూనె/నెయ్యి: 2 టేబుల్‌స్పూన్లు -ఆవాలు: 1/2 టీస్పూన్ -శెనగపప్పు: 1 టీస్పూన్ -మినపప్పు: 1 టీస్పూన్ -వేరుశెనగలు: 2 టేబుల్‌స్పూన్లు -పచ్చిమిర్చి: 2-3 -ఉల్లిపాయ: 1 -కరివేపాకు: కొన్ని రెబ్బలు -అల్లంవెల్లుల్లి పేస్ట్: 1 టీస్పూన్ -క్యారెట్: 1 -బీన్స్: 5-6 -బఠానీలు: 1/4 కప్పు -క్యాప్సికమ్: 1/2 కప్పు -టొమాటో: 1/2 కప్పు -ఉప్పు: రుచికి సరిపడా -పసుపు: 1/4 టీస్పూన్ -గరం మసాలా: 1/2 టీస్పూన్ -నిమ్మరసం: 1 టేబుల్‌స్పూన్ -కొత్తిమీర: కొద్దిగా

తయారీ విధానం -ముందుగా ఒక బాండీని పొయ్యి మీద పెట్టి మీడియం మంట మీద వేడి చేయండి. అందులో రాగి సేమియా వేసి నూనె లేకుండానే 2-3 నిమిషాల పాటు లేదా లేత గోధుమ రంగు వచ్చేవరకు, మంచి సువాసన వచ్చేవరకు వేయించండి. ఇది సేమియా అతుక్కోకుండా విడివిడిగా ఉండటానికి సహాయపడుతుంది. -వేయించిన సేమియాను ఒక ప్లేట్ లోకి తీసి పక్కన పెట్టుకోండి. -అదే బాండీలో 2 టేబుల్‌స్పూన్ల నూనె లేదా నెయ్యి వేసి వేడి చేయండి. నూనె వేడెక్కిన తర్వాత ఆవాలు వేసి అవి చిటపటమన్న తర్వాత శనగపప్పు, మినపప్పు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించండి. -వేయించిన వేరుశెనగలు వేసి ఒక నిమిషం పాటు వేయించి తీసేయండి. ఇప్పుడు తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, కరివేపాకు వేసి, ఉల్లిపాయలు మెత్తబడేవరకు వేయించండి. తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు 1 నిమిషం పాటు వేయించండి. -తర్వాత అందులో తరిగిన క్యారెట్, బీన్స్, బఠానీలు వేసి 2-3 నిమిషాలు వేయించండి. పసుపు, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపండి. కావాలనుకుంటే ఈ దశలో తరిగిన క్యాప్సికమ్, టొమాటో కూడా వేసి మరో నిమిషం పాటు వేయించండి. -వేయించిన కూరగాయల మిశ్రమంలో 2 కప్పుల నీరు పోసి బాగా కలపండి. నీరు మరిగే వరకు మంటను పెంచండి. -నీరు మరగడం ప్రారంభించిన తర్వాత నెమ్మదిగా వేయించిన రాగి సేమియాను వేస్తూ ఉండలు కట్టకుండా కలుపుతూ ఉండండి. -మంటను తగ్గించి మూత పెట్టి 5-7 నిమిషాల పాటు లేదా సేమియా నీటిని పూర్తిగా పీల్చుకొని, మెత్తగా ఉడికే వరకు ఉడికించండి. మధ్యమధ్యలో అడుగు అంటకుండా కలుపుకుంటుండండి. -సేమియా ఉడికిన తర్వాత కావాలంటే 1/2 టీస్పూన్ గరం మసాలా వేసి కలపండి. పొయ్యి ఆపి 5 నిమిషాలు మూత పెట్టి ఉంచండి. ఇది సేమియా పూర్తిగా ఉడకడానికి సహాయపడుతుంది. -చివరగా నిమ్మరసం, తరిగిన కొత్తిమీర వేసి బాగా కలపండి. అంటే రాగి సేమియా పులావ్ రెడీ. వేయించిన వేరుశెనగలతో గార్నిష్ చేసి వేడివేడిగా సర్వ్ చేసుకోవడమే.

## టీ తాగుతూ,సినిమా చూస్తూ,కబుర్లు చెప్పుకుంటూ తినడానికి బెస్ట్ స్నాక్ ఇదే..క్రిస్పీగా ఎలా చేసుకోవాలంటే



మనదేశంలో సాంప్రదాయకమైన, క్రిస్పీ, రుచికరమైన స్నాక్ లిస్ట్ లో 'నిమ్కీ' టాప్ ప్లేస్ లో ఉంటుంది. ఏ స్వీట్ షాపుకి లేదా స్నాక్స్ లభించే షాపుకి వెళ్లినా ముందువరుసలో ఇదే కనబడుతుంది. సినిమాలు చూస్తూ, కబుర్లు చెప్పుకుంటున్న సమయంలో దీన్ని పక్కన పెట్టుకొని తింటుంటే ఎంత తింటామో లెక్క కూడా ఉండదు. అంత టేస్టీగా ఉంటాయి. దీనిని సాధారణంగా మైదా పిండితో తయారు చేస్తారు,వివిధ రకాల మసాలా దినుసులను ఉపయోగించి దీనికి ప్రత్యేకమైన రుచిని అందిస్తారు. నిమ్కీలను టీతో పాటు స్నాక్ గా లేదా పండుగల సమయంలో, అతిథులు వచ్చినప్పుడు అందిస్తారు. ఇది తయారు చేయడానికి చాలా సులభం, ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. సూపర్ టేస్టీగా ఉండే నిమ్కీలను మీ ఇంట్లోనే ఈజీగా ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

నిమ్కీ తయారీకి కావాల్సిన పదార్థాలు -మైదా పిండి -బియ్యం పిండి -డాల్డా -వాము -ఉప్పు -నీరు: అవసరమైనంత (పిండి కలపడానికి) -వేయించడానికి నూనె: సరిపడినంత

నిమ్కీ తయారీ విధానం -ముందుగా ఒక పెద్ద గిన్నెలో పావు కేజీ మైదా పిండి,50 గ్రాముల బియ్యం పిండి,1 టీస్పూన్ నలిపిన వాము, 4 టేబుల్ స్పూన్ల కరిగించిన డాల్డా, రుచికి సరిపడా ఉప్పు వేసి బ్రెడ్ పొడిలా అయ్యేదాకా బాగా కలపండి. తర్వాత తగినన్ని నీళ్లు పోసుకొని గట్టిగా కలుపుకోండి. పిండిని బాగా పిసికి బౌల్ మీద మూతపెట్టి అరగంట సేపు వదిలేయండి.

-తర్వాత పిండిని చిన్న చిన్న ఉండలుగా చేసుకోండి. ప్రతి ఉండను తీసుకుని, దానిని సన్నగా, చపాతీలా ఒత్తుకోండి. ఓ గుడ్డ మీద ఎక్కువగా పొడి పిండి చల్లుకొని దాని మీద కలిపిన పిండి ముద్ద పెట్టి పలచగా వత్తుకోవాలి. -తర్వాత వత్తుకున్న దాన్ని డైమండ్ షేపులో చిన్న చిన్నవిగా చాకుతో కట్ చేసుకోండి. దానిమీద కొంచెం పొడి పిండి చల్లుకోండి. -ఒక కడాయిలో వేయించడానికి సరిపడా నూనె పోసి వేడి చేయండి. నూనె వేడెక్కిన తర్వాత సిద్ధం చేసుకున్న నిమ్కీలను జాగ్రత్తగా నూనెలో వేయండి. ఒకేసారి ఎక్కువ నిమ్కీలను వేయకుండా, చిన్న బ్యాచ్ లుగా వేయండి. -నిమ్కీలను బంగారు రంగు వచ్చేవరకు, అవి క్రిస్పీగా మారేవరకు వేయించండి. తక్కువ మంటపై వేయించడం వల్ల నిమ్కీలు లోపల వరకు బాగా ఉడికి, క్రిస్పీగా అవుతాయి. -వేయించిన నిమ్కీలను టిష్యూ పేపర్ ఉన్న ప్లేట్ లోకి తీసుకోండి, తద్వారా అదనపు నూనె గ్రహించబడుతుంది. -పూర్తిగా చల్లారిన తర్వాత నిమ్కీలను గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేయండి. ఇవి సుమారు 2-3 వారాల వరకు తాజాగా ఉంటాయి.

## ఈ గంజి తాగితే..కడుపులో విషపదార్థాలన్నీబయటకి, ఈజీగా బరువు తగ్గొచ్చు..ఎలా చేసుకోవాలంటే



ప్రస్తుతం బరువు పెరగడం అనేది ఒక పెద్ద సమస్యగా మారింది. బరువు తగ్గేందుకు మనం చేసే ప్రయత్నాలు అన్నీ ఇన్నీ కావు. కఠినమైన వ్యాయామాలు, ఖరీదైన డైట్ లు అంటూ ఎన్నో దారులు వెతుకుతాం. అయితే మన వంటింట్లోనే దాగి ఉన్న ఒక అద్భుతమైన పరిష్కారం గురించి మీకు తెలుసా? అదే మునగాకు గంజి. ఇది కేవలం బరువు తగ్గించడానికే కాదు, శరీరానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే ఒక శక్తివంతమైన పానీయం. ఆకుకూరల రారాజుగా పిలవబడే మునగాకు పోషకాల గని. దీనిని మన ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. ముఖ్యంగా, ఉదయం పూట ఈ మునగాకు గంజిని తాగితే శరీరంలోని విషపదార్థాలు (చెడు నీరు), పేరుకుపోయిన కొవ్వు కరిగిపోతాయి. జీవక్రియ రేటు పెరిగి, బరువు తగ్గే ప్రక్రియ వేగవంతం అవుతుంది. వారానికి కనీసం మూడుసార్లు ఈ గంజిని తీసుకుంటే మీ శరీరంలో తేడాను మీరే గమనిస్తారు. ఈ గంజిని తయారు చేయడం చాలా సులభం. బ్యాచిలర్స్ కూడా ఈజీగా చేసుకునే రెసిపి ఇది. రుచికరమైన, ఆరోగ్యకరమైన ఈ మునగాకు గంజిని ఎలా తయారు చేసుకోవాలో చూసేద్దాం. మునగాకు గంజి తయారీకి కావలసిన పదార్థాలు -బియ్యం - 1 కప్పు -పెసరపప్పు - 1/4 కప్పు -తాజా మునగాకు - ఒక పెద్ద గుప్పెడు -జీలకర్ర - 1 టీస్పూన్ -మిరియాలు - 1/2 టీస్పూన్ -మెంతులు - 1/4 టీస్పూన్ -చిన్న ఉల్లిపాయలు - 4 -నీరు - 5 కప్పులు -ఉప్పు - రుచికి సరిపడా తయారీ విధానం -ముందుగా బియ్యాన్ని శుభ్రంగా కడిగి అరగంట పాటు నానబెట్టుకోవాలి. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో పెసరపప్పు వేసి మంచి సువాసన వచ్చేదాకా వేయించాలి. -ఇప్పుడు ప్రెషర్ కుక్కర్‌ను స్టవ్ మీద పెట్టి నానబెట్టిన బియ్యం, వేయించిన పెసరపప్పును అందులో వేయాలి. ఇందులోనే శుభ్రం చేసుకున్న మునగాకులు, జీలకర్ర, దంచిన మిరియాలు, మెంతులు, చిన్న ఉల్లిపాయలు వేయాలి. ఐదు కప్పుల నీరు, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపాలి. -కుక్కర్ మూత పెట్టి 4-5 విజిల్స్ వచ్చే వరకు మీడియం మంటపై ఉడికించాలి. -ప్రెషర్ పూర్తిగా పోయిన తర్వాత మూత తీసి ఒక గరిటతో మెత్తగా కలుపుకోవాలి. గంజి మరీ చిక్కగా అనిపిస్తే కొద్దిగా వేడినీళ్ళు పోసి కావలసిన విధంగా పల్చగా చేసుకోవచ్చు. అంతే వేడివేడి మునగాకు గంజి రెడీ.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma